నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 7, జనవరి 2024 16 పేజీలు



# దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తాం: భట్టి



16లో...



# మంత్రి ఉత్తమ్ సహకారంతో నెరవేరనున్న పేదింటి కల

**త్వరలో రూ.30 కోట్లతో మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం పూర్తి అర్హులకు అందజేయనున్న మంత్రి ఉత్తమ్**

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని ఫణిగిరిగట్టు వద్ద నిర్మించి అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పూర్తి నిర్మాణం త్వరలో జరిగి పేదల సొంత ఇంటి కలనెరవేర్చనున్నారు పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. దీంతో ఎన్నో సంవత్సరాలనుంచి సొంత ఇంటి కోసం ఇబ్బందులు పడుతున్న పేద కుటుం బాలకు త్వరలో ఒక గూడు దక్కనుంది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉండి హుజూర్‌నగర్ ప్రాంతంలోని అన్ని వర్గాల పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ఫణిగిరిగట్టు వద్ద ఉన్న 77.31 కుంటల భూమిని జి ప్లస్‌వన్ ఇందిరమ్మ మోడల్ అపార్ట్‌మెంట్లను నిర్మించడం కోసం రూ.8కోట్లు చెల్లించి 135 బ్లాక్‌లుగా విభజించి 2,160 ఇండ్లు అలాగే 34.10 కుంటల భూమిని రూ.6.81 కోట్లు దేవాదాయశాఖకు చెల్లించి 1337 ఇండిపెండెంట్ ఇండ్ల నిర్మాణం కోసం నడుం కట్టి భగీరథ ప్రయత్నం చేశారు.

2వ పేజీలో...



- నేటి నుండి నడపనున్న ఆర్టీసి
- రద్దీతో ప్రత్యేక బస్సులు
- ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు




# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

ప్రభాతవార్త, సూర్యాపేట : సంక్రాంతి పండుగకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు తెలంగాణ ఆర్టీసి నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. హైద్రాబాద్‌లో ఉన్న ఆంధ్రా ప్రాంతం వారంతా సంక్రాంతి పండుగకు తమ తమ గ్రామాలకు తరలివెళ్తుంటారు. ఈ క్రమంలో ప్రస్తుతం నడుపుతున్న బస్సులు సరిపోయే పరిస్థితులు కనిపించడం లేదు. అదనపు బస్సులను నడిపితే తప్ప రద్దీని అదుపు చేయగలుగుతారు. మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న నేపధ్యంలో ఇప్పటికే రద్దీతో బస్సులు నిండిపోయాయి. సంక్రాంతికి తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే అదనపు బస్సులు వేయక తప్పదు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు టిఎస్ ఆర్‌టిసి అదనపు బస్సులు నడుపుతుంది. మహాలక్ష్మి పథక అమలు నేపధ్యంలో బస్సుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం నెలకొంది.

2వ పేజీలో...

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

మొదటి పేజ తరువాయి

ఈ క్రమంలోనే అదనపు బస్సులను కూడా కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నేటి నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ఆర్‌టిసి ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సిటీ బస్సులను సైతం ప్రత్యేక బస్సులుగా వివిధ ప్రాంతాలకు పంపేలా చర్యలు తీసుకున్నారు. ప్రయాణీకుల రద్దీ ఎటు వైపు అధికంగా ఉంటుందో ముందుగానే తెలుసుకుని సదరు రూట్లలో అదనపు బస్సులను నడపనున్నారు. ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్‌టిసి అధికారులు నిర్ణయించారు. ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయం తీసుకుని నేటి నుండి బస్సులను నడపనున్నారు. హైద్రాబాద్ - విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఇక రద్దీ మరింత పెరగనుంది. ఈ మేరకు పోలీస్‌శాఖ అధికారులు మరింతగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు. సంక్రాంతి పండుగ రద్దీని తట్టుకునేందుకు గాను అదనంగా రాష్ట్రంలో 4484 బస్సులు నడిపేందుకు ఆర్‌టిసి నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది అదనంగా బస్సులు నడపనున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తుండడంతో రద్దీ పెరిగింది. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ మొత్తంలో బస్సులు నడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రం తక్కువ సంఖ్యలోనే బస్సులు నడపనుంది. లేని పక్షంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడక తప్పదు. తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని ఎంత ఘనంగా జరుపుకుంటారో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పర్వదినాన్ని అంత ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్ర ంలో ఉంటున్న ఆంధ్రా ప్రాంతం వారంతా తమ తమ స్వగ్రామాలకు వెళ్తారు. ఈ క్రమంలోనే ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించారు. అన్ని బస్సులకు కాకుండా కొన్ని బస్సుల్లో ముందస్తుగా ప్రయాణించేందుకు రిజర్వేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రయణీకులకు కల్పించారు. నేటి నుండి రిజర్వేషన్లు చేసుకుని ప్రయాణించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12 నుండి 17 వరకు అన్ని విద్యా సంస్థలు సంక్రాంతి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతి ఒక్కరు తమ తమ స్వగ్రామల బాట పట్టనున్నారు. 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో తమ తమ గ్రామాలకు వెళ్లేందుకు సమాయాత్తమవుతున్నారు. దీంతో ఎవరికీ అసౌకర్య కలగకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయక తప్పడం లేదు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ టిక్కెట్ చార్జీలే తీసుకోనున్నారు. అదనపు చార్జీలు వసూలు చేయడం లేదని ఆర్‌టిసి ఉన్నతాధికారులు పేర్కొన్నారు. రద్దీ ప్రాంతాల్లో డివిఎం ర్యాంకు అధికారులను అందుబాటులో ఉంచేందుకు ఆయా ప్రాంతాల్లో ప్రయాణీకులు అసౌకంర్యానికి గురి కాకుండా షామియానాలు ఏర్పాటు చేసి మంచి నీటి సౌకర్యం కల్పించి కుర్చీలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణీకుల సందహాలను సైతం నివృతి చేసేందుకు అధికారులు అందుబాటులో ఉంటారు. హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక టోల్‌గేట్‌ల వద్ద రద్దీ పెరగనుంది. ఆంధ్రప్రదేశ్ నుండి కూడా ప్రయాణీకులు సంక్రాంతి సెలవుల సందర్భంగా తెలంగాణకు రానున్నారు. ఈ క్రమంలో ఎపిఎస్ ఆర్‌టిసి నుండి కూడా పలు బస్సులను నడపనున్నారు. కాగా సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాలకు సైతం బస్సలను నడపాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడపకపోవడంతో మహాలక్ష్మి పథకాన్ని సైతం ఉపయోగించుకోలేక పోతున్నామంటున్నారు. సంక్రాంతి సందర్భంగానైనా బస్సులను నడిపేలా చర్యలు తీసుకోవాలంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్ డిపోలు ఉన్నాయి. సూర్యాపేట, కోదాడ, నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, నార్కెట్‌పల్లి, యాదగిరిగుట్ట బస్‌డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల నుండి కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఏది ఏమైన్పటికీ ప్రత్యేక బస్సులను నడిపి ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆర్‌టిసి చ్యలు తీసుకుంటుంది. నేటి నుండి బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటుంది.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో నెరవేరనున్న పేదింటి కల

మెదటి పేజీ తరువాయి

మొత్తం ఈ ఇండ్ల నిర్మాణం కోసం రూ.142.51 కోట్లు ఖర్చు చేసి ఇండ్లు 90శాతం పూర్తయిన తరుణంలో 2014 అసెంబ్లీ ఎన్నికలు రాగా ఈ ఎని న్నకల్లో తెలంగాణవాదంతో అప్పటి టిఆర్ఎస్, ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది. అయితే కొత్త ప్రభుత్వం ఏర ్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో వెంటనే పేదలందరికీ ఇండ్లు ఇస్తామని ఎన్నో హామీలిచ్చినా అమలుకు నోచుకోక ఈ ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా అలాగే ఉండిపోయాయి. రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత ్వం అధికారంలో కొనసాగి 10సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఒక్కరూపాయి పేదల ఇండ్ల నిరా ్మణం కోసం ఇవ్వకపోవడంతో ఈ ఇండ్లు పేదలకు పూర్తి చేసి అధికారులు ఇవ్వలేకపోయారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు మెజార్టీ ఇచ్చి అధికారంలోకి తీసుకురావడంతోపాటు హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలిచిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తిరిగి తెలంగాణ రాష్ట్రంలో పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రిగా నియమించబడటంతో మరోసారి ఏ ఉత్తముడైతే ఈ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాడో తిరిగి అదే ఉత్తముడి కృషితో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు త్వరలో దక ్కనున్నాయి. ఈ



విషయంలో భాగంగా మం త్రులుగా నియమించబడి ఇటీవల హుజూర్‌నగర్ పర్యటకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు త్వరలో రూ.30 కోట్లు ఖరు ్చచేసి అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ మోడల్ కాలనీ జిప్లస్ గృహాలు, అలాగే ఇండ్లస్థలాలు త్వరలో పూర్తి గావించి పేదలకు త్వరలో అంది స్తామని ప్రకటించడం జరిగింది. దీంతో త్వరలో ఈ ఇండ్ల నిర్మాణం సంపూర్తయి పేదలకు వాటిని అందించనున్నారని ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నేరేడుచర్లలో 15,917 ప్రజాపాలన దరఖాస్తులు

- ఆవాసాల కంటే దరఖాస్తులే అధికం
- మున్సిపాల్టీలో 4,690
- మండలంలోని గ్రామపంచాయితీలలో 11,227

**నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ఆరు గ్యారంటీల అమలులో భాగంగా అభయహస ్తం కింద ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తులు స్వీకరించారు. గత నెల 28 తేదీన ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. నేరేడుచర్ల పట్టణం, మండలవ్యాప్తంగా ఆరు గ్యారంటీలతోపాటు రేషన్‌కార్డులు, ఇతరత్రా కలుపుకొని 15,917మంది అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించారు. మండలవ్యాప్తంగా రికార్డుల ప్రకారం ఉన్నఆవాసాల కంటే అధికంగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో 15 వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కేంద్రాలలో 4690 మంది దరఖాస్తులు




సమర్పించినట్లు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు తెలపగా మండలవ్యాప్తంగా 17 గ్రామపంచాయితీలనుండి 11,227 దరఖాస్తులు వచి ్చనట్లు ఎంపిడివో శంకరయ్య వివరించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 6 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆల యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వంద లాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు,బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై ఫ్లెక్సీల తొలగింపు

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 6 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో మున్సిపాల్టీపరిధిలో ఏర్పాటు చేసిన వివిధ పార్టీల, నాయకుల, వ్యాపార ప్రకటనల ఫ్లెక్సీలను మున్సిపల్ ఉన్నత అధికారుల ఆదేశంమేరకు సిబ్బంది తొలగించారు. ఈ రోడ్లపై ఫ్లెక్సీలను ఇష్టం వచి ్చనట్లుగా ఏర్పాటు చేస్తుండటంతో ప్రధాన రహదారిపై వచ్చీపోయే వాహనాలకు ఇబ్బందిగా మారిం ది. అంతేగాకుండా చాలా మంది అనుమతి లేకుండానే ఫ్లెక్సీలనే ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన వ ్యక్తం చేస్తునా ్నరు. రోడ్లపై ఉన్న ఫ్లెక్సీలలో ఉన్న బొమ్మలను చూసి వాహనాలు నడిపి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలుపుతున్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీతోపాటు ఇతర పార్టీల, వ్యాపారుల, నాయకుల ఫ్లెక్సీలను తొలగించడం పట్ల ప్రజలు, ప్రయాణీకులు హర్షం వ ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో అధికార పార్టీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీలను తొలగించడానికి కొంత మంది అభ్యంతరం తెలపగా కానీ ఇప్పుడు ఈ విషయంలో మంత్రి ఉత్తమ్‌తోపాటు అధికారపార్టీనాయకులు సానుకూలంగా స్పందించడంపట్ల వారు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు చేసిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.

# ప్రభుత్వ పథకాలకు 1లక్ష 368 దరఖాస్తులు

**- 12లోపు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి**

**- ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త :** ప్రజాపాలన సంక్షేమ పథకాలు పొందడంకోసం నియోజకవర్గవ్యాప్తంగా అర్హులైన లబ్దిదారులు 1లక్ష 368 దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగింపు శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని 7 మండలాలు హుజూర్‌నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, పాలకీడు, నేరేడుచర్ల నుంచి మొత్తం 85,146 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే హుజూర్‌నగర్ మున్సిపాల్టీనుంచి 11,368, నేరేడుచర్ల మున్సిపాల్టీనుంచి 3,854 దరఖాస్తులు వచా ్చయని అన్నారు. ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు కాకుండా మొత్తం నియోజకవర్గంలో 15,733 ఇతర దరఖాస్తులు వచా ్చయని తెలిపారు. మొత్తం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కోసం 140 మంది డాటా ఎంట్రి ఆపరేటర్లను ఏర్పాటు చేశామని, మండలకేంద్రాలలో, మున్సిపల్ కేంద్రాలలో నమోదు ప్ర క్రియ శనివారం నుంచే ప్రారంభించి ఈనెల 12వరకు నమోదు ప్రక్రియ పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిందని సహకరించిన ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా బద్దం వాసుదేవరెడ్డి

*బీబీనగర్, జనవరి 6 (ప్రభాతవార్త)*

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా బద్దం వాసుదేవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ 2020 లో జరిగిన కమిటీ ఎన్నికల్లో 2050 మొదటి ప్రాధాన్యత ఓట్లతో ప్రధాన కార్యదర్శిగాగా గెలుపొందానన్నారు. అప్పటి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాలొగని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడ్డామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడతామన్నారు. తన పనితీరును పరిగణలోకి తీసుకుని తనను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియామకానికి సహకరించిన కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నింగల ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట



గిరీష్‌గౌడ్, ఎలిమినేటి సురేష్, రాష్ట్ర కార్యదర్శి మనోజ్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గద్దం బాలకృష్ణ, సుర్కంటి సత్తిరెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, పంజాల వెంకటేశంలకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్టిపోలు యాదగిరిని పరామర్శించిన శాసన మండలి చైర్మన్ గుత్తా

*హాలియా, (ప్రభాతవార్త). జనవరి 6:*

నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తల్లి రాములమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి యాదగిరి నివాసంలో ఆయనను పరామర్శించారు. ఈసందర్భంగా రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా హాలియాలోని లక్ష్మీనర్సింహ గార్డెన్స్‌లో నిర్వ హించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ బెదుదూరి వెంకట్‌రెడ్డి కుమారుడు భానుచందర్‌రెడ్డి జయదిపీకల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వ దించారు.



ఆయన వెంట ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు సుమతి పురుషోత్తం, చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, అంగోతు భగవాన్ నాయక్, మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, అల్లి పెద్దిరాజుయాదవ్, చిట్టిపోలు శ్రీనివాస్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కుక్కడపు రమేష్, రంజిత్, యశ్వంత్, యడవల్లి మహేందర్‌రెడ్డి, నడ్డి లింగయ్యయాదవ్, వడ్డే సతీష్‌రెడ్డి, జలీల్, అంజాద్‌ఖాన్, కొట్టాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*హాలియా, (ప్రభాతవార్త). జనవరి 6:*

పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. అదే విధంగా సామాన్యులు ఇబ్బంది పడొద్దని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా లబ్దిదారులు దరఖాస్తులను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి అందజేశారు. అనంతరం జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ,




నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, కట్టేబోయిన అనిల్‌కుమార్, గానుతల వెంకటమ్మసోమిరెడ్డి, అనితరమేష్, గుర్రం అమరేందర్‌రెడ్డి, గుర్రం లింగారెడ్డి, బద్దెపాక విష్ణుష్, గాదె శ్రీను, పరికి రవి, వడ్డె లింగారెడ్డి, పల్లెర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:** హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట 1వ వార్డుకు చెందిన బాబు కుమారుడు మహ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి సర్జరీ చేయించు కున్నాడని శనివారం బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా వారి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని 5వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. అదే విధంగా హాలియాలోని లక్ష్మీనర్సింహ గార్డెన్స్‌లో నిర్వహించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ బెదుదూరి వెంకట్‌రెడ్డి కుమారుడు భానుచందర్‌రెడ్డి జయదిపీకల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ ప్రభావతిసంజీవరెడ్డి, అంజాద్‌ఖాన్, ద్దం సజ్జన్, అబ్దుల్‌కరీం, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

*చౌటుప్పల్, జనవరి 6 (ప్రభాతవార్త)*



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా శనివారం చిన్నకొండూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలపై లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచు బక్క స్వప్న శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సందీప్‌కుమార్, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఎంపిటిసి వెంకటేశం, ఆదిమూలం నందీశ్వర్ తదితరులున్నారు.

# హాలియా మున్సిపాలిటీకి వోడీఎఫ్ ప్లస్ గుర్తింపు

*హాలియా, (ప్రభాతవార్త). జనవరి 6:*



కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా హాలియా మున్సిపాలిటీ వోడీఎఫ్ ప్లస్‌గా గుర్తింపును సొంతం చేసుకుందని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి తెలిపారు. మరుగుదొడ్ల నిర్వహణలో ప్రాధాన్యం లభించిందన్నారు. గత అక్టోబర్ నెలలో కేంద్రం నుంచి వచ్చిన బృందం హాలియా మున్సిపాలిటీలో బహిరంగ మల మూత్ర విసర్జనకు తీసుకుంటున్న చర్యలు, మరుగుదొడ్ల నిర్వాహణ పరిశుభ్రతను గుర్తించి వోడీఎఫ్ ప్లస్ గుర్తింపు ఇచ్చినట్లు పేర్కొన్నారు. వోడీఎఫ్ ప్లస్ గుర్తింపు దక్కడం గర్వంగా ఉందని అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీ ప్లాస్టిక్ రహితంగా నిర్వహణ చేయుటకు వ్యాపారస్థులు, పుర ప్రజలు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జనవరి 6 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దడం కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే దిశలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలు శనివారం స్థానిక 19,20వ వార్డుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రజంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వంలో గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం కోసం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాధరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐ ధనుంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, నాయకులు పెద్దగోని రమేష్‌గౌడ్, చింతల వెంకటరెడ్డి, గద్దం రఘుపతి, ఎండి.హన్నుబాయి, రహీం,ఆవుల ఏసు, ముషీర్, ఎస్‌కె.జానీబాబు, ఎజాస్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

# హామీలను వెంటనే అమలు చేయాలి

**...సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య**

*మర్రిగూడ,6జనవరి,(ప్రభాతవార్త):*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నీలకంఠ రాములు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పేదలకు ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగిందని,ప్రజా పాలనలో ప్రజల వద్ద తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న భూమి లేని నిరుపేదలకు గుర్తించి ప్రభుత్వ బంజరాయి భూములను ఇవ్వాలని కోరారు.గత కొంతకాలంగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నవారికి అసైన్‌మెంట్ పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. చర్లగూడెం ముంపు బాధితులకు నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కమిటి సభ్యులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మైల సత్తయ్య, గిరి వెంకటయ్య, నీలకంఠ యాదయ్య, ఎర్ల అంజయన, మాదుగుల యాదయ్య, పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

**కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త**



స్థానిక న్యూ విజన్ పాఠశాలలో శనివారం ఫైర్‌లెస్ వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ఉద్దేశ్యాన్ని పాఠశాల డైరెక్టర్ కార్తీక్ రాజా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో వంట చేయించడమనేది కేవలం వంట మాత్రమే కాదని వారిలో ఉన్న సృజనాత్మక తను వెలికితీయడానకి ఉపయోగపడుతుందన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం గురించి తెలియడంతో పాటు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకలి సమస్య, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆహారాన్ని ఎలా వృధా చేస్తున్నారు అనే దాని గురించి, ఇంధన శక్తిని పొదుపు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారు తయారు చేసిన వంటలలోని పోషక విలువల గురించి వివరించారు.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానం

**కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ఉత్తమ పోలీస్ సేవా పథకానికి ఎంపికైన కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ సోమపంగు శ్రీనివాస్‌ను మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సనా ్మనించారు. ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ సోమపంగు శ్రీనివాస్ ఉత్తమ పోలీస్ సేవా పథకానికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో సేవా అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరివేణుల లెనిన్, ఏపూరి పర్వతాలు, చేకూరి రమేష్, అమరబోయిన వెంకటరత్నం, యలమర్తి శౌరి, నందిపాటి సైదులు, ఆనంద్, అన్నెపంగు బుచ్చయ్య, గంధం బుచ్చారావు, ముసుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

**నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సిపిఎం నాయకులు జూలూరి గంగాచారి మృతి పట్ల మండల సిపిఎం, కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన పార్థివదేహంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. మొదటి నుండి పార్టీలో పనిచేస్తూ ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న గంగాచారి మృతి పార్టీకి తీరనిలోటన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బీరవెల్లి సీతారాంరెడ్డి, వార్డు సభ్యులు లతీఫ్‌బాబు, నాయకులు అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న, రెంటాల శ్రీను, వీరబాబు, కొప్పుల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గంగాచారి మృతి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలి

**కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త**

స్థానిక కెఆర్‌ఆర్ ప్రభుత ్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ, కెమిస్ట్రీ అధ్యాపక పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెట్, సెట్, పిహెచ్‌డిలతో పాటు టీచింగ్ అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజిలో 50 శాతం, ఓసి, బిసి అభ్యర్థులకు 55 శాతం మార్కులు ఉండాలన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ధరఖాస్తులను కళాశాలలో అందించాలన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 95427 31841ను స ంప్రదించాలన్నారు.

## ఉపముఖ్యమంత్రిని మర్యాదపూర్కంగా కలిసిన నాయకులు


**నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త**



మునగాల మండలం బరాఖత్‌గూడెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఉపముఖ్యమంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా రావడంతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డితో పాటు ఎఖ్లాస్‌ఖాన్‌పేట ఉపసర్పంచ్ దేవబత్తిని రమేష్‌ప్రసాద్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుల పరిశీలన

**నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త**




మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో అభయహస్తం గ్యారెంటీ ధరఖాస్తులను శనివారం జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సమర్ధ వంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అర్హులందరికీ పథకాలు వర్తించేలా చూస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ నాగిరెడ్డి లింగారెడ్డి, నీలకంఠం వెంకటేశ్వర్లు, ఉపేందర్, కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ వారి ఆర్థిక సహాయం

**అనంతగిరి, జనవరి 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డుపల్లి యాకోబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గ్రామానికి చెందిన తోటి డ్రైవర్లు అందరూ కలిసి వారి యూనియన్ ఆధవర్యంలో ర. 18 వేల నగదును మృతుని భార్య బొడ్డుపల్లి వసంతకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యూనియన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, ప్రవీణ్, ఆకారపు కిరణ్, కొల్లు సుబ్బారావు, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## భక్తిశ్రద్ధలతో నక్షత్ర మంగళహారతులు

**నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త**



ధనుర్మాసంలో భాగంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శనివారం నక్షత్ర మంగళహారతుల కార్యక్రమం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. మహిళలు వేకువ జామున ఆలయాన్ని సందర్శించి ఈ కార్య క్రమలో పాల్గొన్నారు. గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మంగళహారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవూర, జనవరి 6 ప్రభాతవార్త:**



ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీవైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శనివారం చలకుర్తి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అర్హులైన వారందరూ ఆరు గా ్యరంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల పల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ తుమ్మలపల్లి లలితవెంకట్‌రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డ, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజా పాలన

**పెన్‌పహాడ్,6జనవరి,ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమం శనివారంతో ముగిసింది. చివరి రోజు మండలంలోని న్యూ బంజారా హిల్స్ తండాలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయతీలకు గాను 14007 ధరఖాస్తులు అందాయని, వంద శాతం ధరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఎవరైనా ధరఖాస్తులు చేసుకోనిఎడల ప్రభుత్వం మలి విడత ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించినప్పుడు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగతుందని, ఎవరూ ఆంధోళన చెందవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ భిక్షం, ఏపిఎం అజయ్ నాయక్, ఏవో కృష్ణ, సందీప్, ఆర్ఐ మట్టయ్య, స్వప్న, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని కల్యాణి

**చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త**



సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో జానపద గీతాలాపన విభాగంలో చౌటుప్పల్‌లోని బాలకల గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతిప విద్యార్థిని రమావత్ కల్యాణి ఉత్తమ ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ మేరకు శనివారం పాఠశాలలో నిర్వహించిన విజయాకాంక్ష అభినందన సభలో ఆయన పాల్గొని కల్యాణిని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులున్నారు.

## బాస్కెట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన డాన్‌బోస్కో విద్యార్థులు

**చండూరు,6జనవరి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని పొందారు. రంగారెడ్డి జిల్లాలో గల వర్డ్ అండ్ డీడ్ హైస్కూల్లో గతనెల 28న జరిగిన అండర్ 17 బాస్కెట్‌బాల్ పోటీలలో డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులు భవాని, పూజ, కళ్యాణి, చందన,శృతిలు పాల్గొని ద్వితీయ బహుమతిని గెలుచు కున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో గెలు పొందడం ఆనందంగా ఉందని అన్నారు.కళాశాలలో విద్యార్థులకు అనేక రకాల స్పోర్ట్స్ ,గేమ్స్‌కు జాతీయ స్థాయిలో పాల్గొనేలా నిపుణులైన కోచ్‌లు నాని, అన్వేక్‌లతో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, జనవరి 06, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో గ్రంథాలయం ప్రారంభించిన అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం

**నాంపల్లి,6జనవరి,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన గ్యారెంటీలలో 5 గ్యారెంటీలను అమలు పరిచే ఉద్దేశంతో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం రోజుతో ముగిసింది. శనివారం నాంపల్లి మండలంలోని మహ్మదాపురం, మేళ్లవాయి, ఫకీర్‌పురం, మల్లపురాజుపల్లి గ్రామాలలో అభయహస్తం ధరఖాస్తులను ప్రజలనుండి స్వీకరించారు. కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని అధికారులు స్వీకరించిన ధరఖాస్తులలోని 5 గ్యారెంటీలకు సంబంధించిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మలిగిరెడ్డి చంద్రారెడ్డి,గుండెబోయిన మైవమ్మ నారాయణ, అండుగుల కవిత యాదయ్య, మునగాల సుధాకర్‌రెడ్డి ,శీలం



జగన్మోహన్ రెడ్డి, గెల్వాల్‌రెడ్డి, అన్నెపాక సరిత కిరణ్, ఎంపిడివో శేషు కుమార్, తహసీల్దార్ దేవాసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, ఏపివో ఇర్మియ, ఏపిఎం సత్యనారాయణ, పంచాయితీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలై యాత్రకు బయలుదేరిన వెలిమినేడు అయ్యప్ప దీక్షాపరులు

**చిట్యాల రూరల్, జనవరి 06,ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు మండల కాలం (41 రోజులు) పూర్తి చేసుకొని ఆదివారం ఇరుముడి కట్టుకొని శరణుఘోషతో శబరిమలై యాత్రకు ప్రయాణమయ్యారు. ఆగ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని అయ్యప్ప దీక్షాపరులు గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం అయ్యప్ప సంకీర్తనలు పాడుతూ శబరిమలై అయ్యప్ప దర్శనానికి తరలివెళ్ళారు. ఈ పూజా కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటిపారిజాత నర్సింగ్‌గౌడ్ దంపతులు హాజరై అయ్యప్ప స్వాములకు పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాలాధారుల శబరియాత్ర విజయవంతం కావాలని అయ్యప్పను వేడుకున్నారు. గురుస్వామి రుద్రముఖాచారి, వెల్డి రాఘవరెడ్డి, అరూరి భరత్, ఎల్లంల బసవయ్య, అరూరి శివకుమార్, పిట్టల శ్రీను, ముత్యం చారి, కిషన్, వెంకట్‌రెడ్డి, వేపాల శివ, కన్నెస్వాములు పత్తి శివ, దేవిరెడ్డి,నవీన్, కర్నాటి రుషిధర్, తదితరులు శబరిమలైకి తరలివెళ్ళారు.

## చీకటిగూడెంలో పౌరపఠన మందిరం ప్రారంభం

**కేతేపల్లి, జనవరి 06, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం, చీకటిగూడెం గ్రామంలో పౌరపఠన మందిరం (పబ్లిక్ రీడింగ్ రూమ్)ను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజా పాలనలో భాగంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, సర్పంచన కోట వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, నర్మద, కోట మల్లికార్జున్, కోట పూర్ణయ్య, ఎమ్మార్వో, యంపిపి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**చండూరు,6జనవరి,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో అత్యంత ప్రజాధరణ పొందిన ఏకైక క్రికెట్ టోర్నమెంట్ కంచర్ల మానస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవ భారత్ యూత్ ఆర్గనైజింగ్‌లో బంగారిగడ్డ ప్రీమియర్ లీగ్‌ను మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్, స్థానిక మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న,ఆర్గనైజర్లు అరుణ్‌గౌడ్, నాగార్జున , తరుణ్, రాకేష్, సాయిచరణ్,తదితరులు పాల్గొన్నారు.



## డిఐఈవోను సన్మానించిన ఫాదర్ బాలశౌరి రెడ్డి

**చండూరు,6జనవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలకు నల్లగొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రునాయక్ విచ్చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దస్రునాయక్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనదని ,విద్యార్థులు ఈ దశను సక్రమంగా వినియోగించుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.ఈ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మంచి గ్రౌండ్, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులో ఉండటం విద్యార్థుల అదృష్టమని, వాటిని వినియోగించుకోవాలని, చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కోరారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు

**దేవరకొండ,6జనవరి,ప్రభాతవార్త:**



దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో,గ్రామాలలో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ నల్లగొండ జిల్లా టెరిటరీ మేనేజర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యం లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.ప్రస్తుత యాసంగిలో వరి, మిర్చి పంటలలో వస్తున్న అగ్గితెగులు, నల్లి నివారణకు సూక్ష్మ పోషకాల నివారణకు దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలలో తిరుగుతూ రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా తమ కంపెనీ నూతన ఉత్పాదనలు సికోస, మెంటార్, కోలార్, అజెట్రిక్స్, బివిస్టిన్, బ్లూ కాపర్ , తల్వార్ జింక్ సూపర్ల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు ఆదర్శ రైతులు,సన్నకారు, చిన్నకారు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛలో పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ఆవిష్కరణ: ఎస్ఎఫ్ఐ

<u>చింతపల్లి ప్రభాతవార్త:</u>

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ఛలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. భారతదేశ విద్య రంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని కాపాడుదామనే లక్ష్యంతోటి జనవరి 12న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ ఛలో పార్లమెంట్ ముట్టడి జరుగుతుందని అన్నారు. భారత దేశంలో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంటుందని, బీజేపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం, విచ్ఛిన్నం చేయడమే



కాకుండా దాన్ని స్థానంలో మతపరమైన విధ్వంసక పథకంతో ఇదే ఒక రాజ్యాంగ స్ఫూర్తికి భావవ్యక్తీకరణ భిన్నంగా నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని కాషాయకరణం కొరకు ప్రయత్నం చేస్తుందన్నారు. సిలబస్ మార్పులు చేసి ఆర్ఎస్ఎస్ భావజాలతో పాఠ్యాంశాలు నింపే ప్రయత్నం చేస్తున్నారని, విద్యారంగంలో అన్ని కీలకమైన పోస్టులలో ఆర్ఎస్ఎస్ బీజేపీ సంబంధించిన వ్యక్తులను నింపుతున్నారని, అందుకే ఈ దాడులను సవాళ్లను స్వీకరిస్తూనే దేశంలో విద్యార్థి ఉద్యమాల ఊపును కొనసాగించడం అత్య వసరం, అందుకే దేశంలో లౌకిక ప్రజాస్వామ్య ప్రగతిశీల 16 విద్యార్థి సంఘాల అన్ని ఒకే వేదికపై వచ్చి యునైటెడ్ స్టూడెంట్ ఆఫ్ ఇండియా పేరుతో యునైటెడ్ స్టూడెంట్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి భారత దేశంలో విద్యా ఉపాధి రంగాన్ని రక్షించే పోరాటాన్ని బలోపేతం చేయడంలో చేతులు కలపాలని, విద్యార్థుల లోకానికి పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చింతపల్లి మండల కార్యదర్శి మల్లిగారి శివ, శ్రీధర్, శైలజ, అఖిల, దివ్య, దీపిక, అనూష, శ్రావణ్, ఇమ్రాన్, సురేష్, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శ్రీరాములోరి అక్షింతలు

<u>చింతపల్లి ప్రభాతవార్త:</u>



అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్రం పూజిత అక్షింతలు చింతపల్లి గ్రామ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం నుండి వింజమూరు గ్రామానికి శనివారం డప్పు చప్పులతో జై శ్రీరామ్ నామ స్మరణతో ఊరేగింపుగా వింజమూర్ గ్రామానికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైందవ సోదరులు కర్ణాటక శీను, యాచారం రంగయ్య, గొడుగు శ్రీనివాస్ యాదవ్, యాచారం జంగమయ్య, బాబు, బండ్ల శివ, గండికోట శీను, కలకొండ గిరి, జగన్, గణేష్, పెద్ద మల్లయ్య, ఉనుకుంట్ల నరసింహ, నాగిల్ల కృష్ణ, గొడుగు వర్షన్ యాదవ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**-మండలంలో మొత్తం 18370 దరఖాస్తులు**

**-ఎమ్మార్వో శంషుద్దీన్**

<u>చింతపల్లి ప్రభాతవార్త:</u>

చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ముమ్మరంగా కొనసాగి శనివారం నాటికి ముగిసింది. చింతపల్లి మండలంలోని 34 గ్రామపంచాయతీలకు కలిపి మొత్తం 18370 దరఖాస్తులు ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. శనివారం ఉమ్మాపురం, పికె మల్లేపల్లి, బోత్య తండా మాన్సింగ్ తండా, బోటి మీద తండా, గ్రామాలలో అధికారులు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించినట్లు ఎమ్మార్వో శంషుద్దీన్ తెలిపారు. ఆర్డిఓ శ్రీరాములు దరఖాస్తులకు సంబంధించిన డేటా ఎంట్రీను పరిశీలించి, నాలుగు టీములుగా 19 మంది కంప్యూటర్ ఆపరేటర్లచే ఆన్లైన్ ప్రక్రియ జనవరి 8 నుంచి 17 వరకు



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, పలుశాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సాగర్‌కు చేరుకున్న అయోధ్య రాముని అక్షింతలు

<u>నాగార్జునసాగర్, జనవరి 06, ప్రభాతవార్త:</u>



నాగార్జునసాగర్‌కు అయోధ్య శ్రీరాముని అక్షింతలు శనివారం పైలాన్ కాలనీలోని భక్తాంజనేయ దేవాలయానికి చేరుకున్నాయి. అనంతరం అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ అక్షింతలు భక్తాంజనేయ దేవాలయం నుండి హిల్‌కాలనీలోని శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం చేరుకున్నాయి. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం కెనాల్స్ కాలనీ హనుమాన్ దేవాలయానికి భాజాభజంత్రీలతో భక్తుల భజనలతో రామనామ స్మరణతో ఊరేగింపు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మహిళలు దీపాలతో ఊరేగింపుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నరసింహారెడ్డి, ఆర్ఎస్ఎస్ సభ్యులు బాలాజీ వివిధ కార్మిక సంస్థల భక్తజనం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు తగవు

**-ముచర్ల యాదగిరి**

<u>చింతపల్లి ప్రభాతవార్త:</u>



చింతపల్లి గ్రామానికి చెందిన ధన్‌రాజ్‌పై జరిగిన దాడికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. వారిపై జరిగిన సంఘటన కేవలం వారి వ్యక్తిగతమే తప్ప పార్టీలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు. భూతగాదాలు, వారి వ్యక్తిగత కక్షలు తప్ప పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, మాజీ శాసనసభ్యులు రవీంద్రకుమార్ తన ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా కాంగ్రెస్ పార్టీపై బురదచల్లే కార్యక్రమానికి తెరలేపడం అతని స్థాయికి తగదని, దౌర్జన్యాలకు పాల్పడే సంస్కృతి మాకు గాని మా నాయకులకుగాని లేదని, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.

# ఆర్థిక సహాయం అందజేత

<u>పెద్దవూర, జనవరి 6 ప్రభాతవార్త:</u>



మండలంలోని సంగారంలో గ్రామంలో ఈసం వెంకయ్య భార్య ఈసం రాములమ్మకి కాలు విరిగి లేవలేని స్థితిలో మంచానికే పరిమితమైన బాధపడుతుందని తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, గణేష్, గడ్డం సజ్జన్, అబ్దుల్‌కరీం, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, కొండల్, గజ్జల శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు ప్రజాపాలన

**-జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి**



<u>మాడ్గులపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:</u>

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం అభయహస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తుల కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రజాపాలన ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మాడ్గులపల్లి తహశీల్దార్ జమీ రుద్దీన్‌లు అన్నారు. శనివారం మండలంలోని దాచారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు ఎపిఎం నిజామోద్దీన్, ఆర్ఐలు అక్తర్ఆలీ, రేణుక, ఏఈఓ లాణ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి

<u>డిండి, జనవరి 6, ప్రభాతవార్త</u>

డిండిలో విద్యనభ్యసించేందుకు వస్తున్న విద్యార్థులు బస్సుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ అధికారులు, ఆర్టీసి అధికారులు తక్షణమే వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎబివిపి డిండి నగర కార్యదర్శి గొర్రె కార్తీక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆయన డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్సుల సామర్థ్యనికి మించి ప్రయాణం చేస్తున్నారని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, ప్రయాణికుల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల కళాశాల సమయం దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యార్థులకు సురక్షితం అయ్యే ప్రయాణం అందించే విధంగా ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయగలరు లేదా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. అవసరం ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం లేక సరియైన సమయంలో రాక శేషాయికుంట నుంచి తక్లాపూర్‌కు బస్సులు రాక చీకటి సమయంలో విద్యార్థులు నడుచుకుంటూ వెళ్తున్నారు ఈ కొత్తండా బస్సు రావాలని సమస్యను తీర్చవలసిందిగా సామర్థనికి మించిన ప్రయాణం వాళ్ళ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున బస్సుల సంఖ్య పెంచాలని లేదా విద్యార్థులకి ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేసారు లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు సన్నీబాబు,కాలేజ్ కార్యదర్శి ప్రవీణ్, కళాశాల ప్రెసిడెంట్ సంతోష్, కళాశాల జాయింట్ సెక్రెటరీ సాయి కిరణ్, కళాశాల సోషల్ మీడియా ఇన్చార్జ్ అరవింద్ విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులు ప్రజాపాలన దరఖాస్తుల సమర్పణ

**నెక్కొండ, జనవరి 6, ప్రభాతవార్త**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి సీమాంధ్ర నాయకుల కుట్రలను తిప్పికొట్టుతూ వీరోచితంగా పోరాడిన నెక్కొండ మండల తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారులు నేడు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం, ఉపసర్పంచ్ దేవనబోయిన వీభద్ర స్వామి, వార్డు సభ్యులు తోట సాంబయ్యలకి ప్రజాపాలన దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు యూత్ జేఏసీ మండల కన్వీనర్ కొణిజేటి బిక్షపతి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లకు ఓర్చుకొని లాఠీలకు తూటాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడుతూ ఉద్యమాన్ని ఉధృతంగా సాగించడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనే మా లక్ష్యంగా ధన, ప్రాణాలను లెక్కచేయకుండా సీమాంధ్ర నాయకుల గుండెల్లో వణుకు పుట్టించి ఆనాటి ప్రభుత్వ యంత్రాంగం మమ్మల్ని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన వాటికి తట్టుకోని సీమాత్ర నాయకుల తొత్తులు ఎన్ని బయభ్రాంతులకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా బంగారు తెలంగాణ సాధించడమే ధ్యేయంగా కష్ట నష్టాలకు ఓర్చుకొని ప్రాణాలను సైతం పక్కన పెట్టి మా బలమైన జై తెలంగాణ అనే నినాదంతో పోరాట క్షేత్రంలో మాదైన శైలితో ముందుకు వెళ్లడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ఆవశ్యకత మన నీళ్లు, నిధులు, నియామకాలలో జరుగుతున్న అన్యాయాన్ని చూపించిన వివక్షను చూసి, చుసి నిరసిస్తూ మా గుండెలు రగిలిపోయి మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర పోరాటం అనే యుద్ధ రంగంలో అడుగు ముందుకేసి అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఉద్యమ సమయంలో లెకకలేని వినూతన్నమైన కార్యక్రమాలు, చైతన్య పోరాటాలు చేస్తూ సామాన్యులను సైతం ఉద్యమ బాటపట్టించిన ఉద్యమకారులం. తెలంగాణ రాష్ట్రంలోనే నాతో పాటు పోరాటం చేసిన ఉద్యమకారులకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ఉద్యమ సమయంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఎక్కడ లేని విధంగా నెక్కొండ మండలంలో యూవత్ తెలంగాణ



యువకులను, మహిళలను చైతన్య పరుచుటకై ఊత్ జేఏసీ కమిటీ, మహిళా జేఏసీ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన వాడ వాడన యువకులను, మహిళలను ఉత్తేజ జరుస్తూ తెలంగాణ గొప్ప ఉద్యమంలో పరుగులు పెట్టించి సీమాంధ్ర పార్టీలకు, నాయకులకు వణుకు పుట్టించిన నిజమైన, నిస్వార్థమైన పోరాటం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జేఏసీ నాయకులు షాడ అనితరెడ్డి, శాడ సరితరెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, మహ్మద్ అబ్దుల్‌పాష, ఈదునూరి రమేష్, మహ్మద్ పాషా, తాటిపెల్లి ప్రదీప్, మహ్మద్ మధార్, మహ్మద్ రహీం, పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు



**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ప్రజలు చేస్తున్న దరఖాస్తు పత్రాలు ఏ ఒక్కటి తప్పిపోకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందే అని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకిషన్ అన్నారు. ప్రజాపాలనలోని ఐదు గ్యారంటీల దరఖాస్తుల డేటా ఎంట్రీ కోసం స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి కళాశాలను ఎంపిక చేశారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు డేటా ఎంట్రీ ఎలా నిర్వహిస్తారో తెలుసుకునేందుకు అధికారులు శనివారం కళాశాల వద్దకు చేరుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ల గది వద్ద అధికారుల బృందం స్వయంగా పరిశీలించి డేటా ఎంట్రీ ఆపరేటర్లతో పలు సలహాలు సూచనలు అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా మేరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయా లన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోపు పూర్తికావాలన్నారు. ఇందుకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు.

**చెన్నారావుపేటలో ప్రజాపాలన....**

కాగా మండల కేంద్రం చెన్నారావుపేటలో ప్రజాపాలన గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే ఐదు గ్యారంటీ పథకాల కోసం గ్రామస్తుల నుండి దరఖాస్తులు పెద్ద ఎత్తున వచ్చాయి. ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం అధికారులు వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, ఉపసర్పంచ్ కంకల మాధవితో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# లింగమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన బొడిగ లింగమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందగా నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి తమ సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కలిగించారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉషయ్య

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన బొడిగె లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శ్రాద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# సిసిఎస్‌ను రద్దు చేయాలి

**ఆత్మకూర్,6జనవరి,ప్రభాతవార్త:**

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు డిఏలను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరం ముత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో టిపిటిఫ్ డైరీ, క్యాలెండ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో స్కావెంజర్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాని, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మండల అధ్యక్షులు మందాటి అశోక్, ప్రధాన కార్యదర్శి జిల్లా జానయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచాల శ్యాంకుమార్, రవికుమార్, వడ్లకొండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# చెవిటి వెంకన్నకు పార్లమెంటు టికెట్ ఇవ్వాలి

**....జటంగి గణేష్ యాదవ్**

**ఆత్మకూర్,6జనవరి,ప్రభాతవార్త:**

బిసి పార్లమెంటు టికెట్‌ను బిసి బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జటంగి గణేష్ యాదవ్ అన్నారు. శనివార్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, దశాబ్ద కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను అడ్డుపెట్టారని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి , వారి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వెంకన్న యాదవ్‌కు ఎంపి టికెట్ కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల ముత్యాలు, గుండాల దేవలింగం, మట్టిపల్లి లింగయ్య, దండ సతీష్, భూపతి వెంకన్న, బత్తిని మురళి, ఉప్పుల వీరయ్య, పచ్చిపాల శ్రీశైలం, దండ లింగయ్య, సతీష్, సంతోష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు

**– చీకటిమామిడిలో ఘనంగా సీతారాములు ఊరేగింపు**

**మునుగోడు జనవరి 6 ప్రభాతవార్త**



అయోధ్య శ్రీసీతారామచంద్రస్వామి పాదాలదగ్గర పూజించబడిన అక్షింతలను మండలపరిధిలోని చీకటిమామిడిగ్రామంలో శనివారం రామ భక్తులుశ్రీసీతారామచంద్ర స్వాముల విగ్రహాలను ఘనంగా ఊరేగిస్తూ ఇంటింటికి అక్షింతల పంపిణీ చేస్తూ రామమందిరం చిత్రపటం, కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా రామాలయంపూజారి మాట్లాడుతూ జనవరి 22వ తేదిన ప్రతిరోజు శ్రీరామ జయరామ జయ జయరామ రామతారక మంత్రాన్ని 108సార్లు జపించాలన్నారు. కోదండరామాలయంలో 22వ తేదీన ఉదయం 10గంటలనుండి సామూహిక శ్రీరామ తారకమంత్రం హనుమాన్ చాలీసా పఠనం చేస్తూ మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష కార్యక్రమాన్ని టివిలో తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి గృహాలకు చేరుకొని పూజామందిరంలో ఉంచిన అక్షింతలనుకుటుంబసభ్యులంతా శిరస్సుపై చల్లుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామసర్పంచ్ తాటికొండ సంతోషి, ఉపసర ్పంచ్ ఏరుకొండ శ్రీనివాస్, కర్నాటి లింగయ్య,తాటికొండ సైదులు, ఏరుకొండ అంజయ్య, ఏరుకొండ శ్రీరాములు, బోయపల్లి రాములు, ఏరుకొండ యాదయ్య, పగిళ్ల అయోధ్య, పాలకూరి దశరథ, నగేష్, మల్లేష్, నాగరాజ్, సైదులు, నగేష్, రవితేజ, వెంకట్, నరసింహ, సాయి,మహేష్, రామాలయ భజన మండలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కూడళ్ళలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న రహదారిపై ప్రధాన కూడళ్ళలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు కొమ్ము యాదయ్య ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైద్రాబాద్ రోడ్డు కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్, విద్యుత్ కేంద్రం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం, నల్లగొండ రోడ్డు వద్ద డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం, మోత్కూర్ రోడ్డు వద్ద కాన్సీరాం విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజలు కోరిన ప్రజా ప్రభుత్వం - వేముల

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**



రాష్ట్రంలో మార్పు కావాలని ప్రజలు కోరుకుని – ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చారని, అందుకే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని మాంద్ర గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, 5 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం పనులకు, మహిళలకొరకు ఏర్పాటు చేసిన కుట్ట మిషన్ నేర్పే కేంద్రానికి ఆయన ప్రారంభించి అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు ఆరోగ్య పథకాన్ని 10 లక్షలకు పెంచి ఆ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, పించన్లను అందజేయడంతో పాటు ఈ జనవరి నుండి వచ్చే జనవరి వరకు 2 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని అన్నారు. అదే విధంగా నార్కట్‌పల్లి నుండి మాంద్ర వరకు ఉన్న రహదారిని డబల్ రోడ్డు చేసి, గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరయిఉ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు- అనేక అనుమానాలు

**-అప్లికేషన్‌లతో వచ్చిన కొత్త చిక్కులు**

**-స్పష్టత నివ్వని అధికారులు**

**-అయోమయంలో లబ్ధిదారులు**


**గుండాల ప్రభాతవార్త:** నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల స్కీము అమలుపై అనేక అనుమానాలు భావిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే అప్లికేషన్ దరఖాస్తులతో అనేక చికములు లబ్ధిదారులకు ఎదురవుతున్న వాతావరణ గ్రామాల్లో కనిపిస్తుంది. లబ్ధాలు అడిగే సమస్యలను నివృత్తి చేయాల్సిన అధికారులు సైతం స్పష్టత ఇవ్వకపోతుండడంతో గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకునే లబ్ధిదారులు కొంత ఇబ్బందికి గురవుతున్న వాతావరణం కనిపిస్తుంది. ప్రజాపాలన పేరుతో ఎనిమిదిరోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ప్రభుత్వం, అభయహస్తం కింద ఐదు గ్యారెంటీలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించింది. భారీ ఆశలతో జనం కూడా దరఖాస్తులు చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. వివరాలను భర్తీ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. నిర్దిష్టంగా మార్గదర్శకాలు లేక పోవడం, ప్రజల్లో అవగాహన కల్పించకపోవడంతో గ్రామాల్లో కొంత గందరగోళం చోటు చేసుకుంటుంది. కుటుంబ సభ్యుల వివరాల్లో గతంలోని రేషన్ కార్డులో ఉమ్మడి కుటుంబంగా ఉండి ఇప్పుడు వేరే కుటుంబంగా ఉంటున్నట్లయితే దరఖాస్తుల్లో పొందుపరిచేది ఎలానని, పాత రేషన్ కార్డులో ఒకే కుటుంబంగా ఉన్నా ఇప్పుడు ఉపాధి, కోసం వేరే ప్రాంతానికి వెళ్లి ఆధార్ కార్డు అక్కడి అడ్రస్ ఉంటే గ్యారెంటీల ఫలాలు పొందానికి అర్హత ఉంటుందా, ఇప్పటివరకూ రేషను కార్డు లేనివారికి గ్యారెంటీల పలాలు అందేనాననని, కొత్త రేషన్ కార్డులు వచ్చేంతవరకూ ఆగాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు. కుటుంబ పెద్ద పురుషుడిగా ఉండి గ్యాస్ కనెక్షన్ కూడా వారిపేరు మీదనే ఉంటే మహాలక్ష్మి స్కీమ్ కింద రూ.500కే సిలిండర్ వస్తుందా, రాదా తెలియక గందరగోళం చోటు చేసుకుంటుంది. మహిళ పేరు మీదకు కనెక్షన్ మార్చుకోవాల్సిందేనా, ఇటువంటి సందేహాలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు ధోరణి అవలంభిస్తున్నారని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. పాత రేషన్ కార్డు ప్రకారం కుటుంబం పెద్ద చనిపోతే సభ్యులుగా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చా, ఆ కుటుంబ పెద్ద పేరుతోనే విద్యుత్ కనెక్షన్, గ్యాస్ కనెక్షన్ ఉన్నట్లయితే 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 సిలిండర్ సబ్సిడీ పొందవచ్చునా, కనెక్షన్‌లలో మార్పులు చేసేంతవరకూ లబ్ధి అందుతుందా, తెలియక గందరగోళానికి గురవుతున్నారు. కార్డులో అప్పట్లో అవివాహితులుగా ఉండి ఇప్పుడు పెండ్లి చేసుకున్నట్లయితే భార్య/భర్త పేరు చేరకపోతే వారి వివరాలను ఇప్పుడు దరఖాస్తుల్లో పేర్కొనవచ్చునని ప్రజలకు కలుగుతున్న అనుమానాలు సమాధానం లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. ఆధార్ కార్డులోని అడ్రస్ ప్రకారం దరఖాస్తును ఆ చిరానామా ఉన్న ప్రాంతంలో సమర్పించాల్సి ఉంటుందా, లేక రేషన్ కార్డులోని అడ్రస్ ప్రకారం అందజేయాలా, ఆధార్, రేషన్ కార్డుల అడ్రస్‌లు వేర్వేరుగా ఉంటే ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో




తెలియక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వంటగ్యాస్, ఆసరా పింఛన్, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటివి అర్హతను బట్టి అందరికీ అంతుతాయా, లేక కుటుంబం యూనిట్‌గా ఒక్కరికే పరిమితమవుతుందా స్పష్టత లేదు. పాత రేషన్ కార్డు ఉన్నప్పుడు నిరుద్యోగిగా ఉండి ఇప్పుడు ఉద్యోగి, వ్యాపారిగా, స్వయంఉపాధి వ్యక్తిగా మారితే ఆకార్డులోని సభ్యులందరికీ ఆరు గ్యారంటీలు అందకుండా దెబ్బపడుతుందా, ఒక్కరి ఆదాయ పరిమితి పెరగడంతో మిగిలిన వారందరికీ అన్యాయం జరుగుతుందోమని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో రేషన్ కార్డు లేనివారికి కొత్త కార్డు మంజూరయ్యేంత వరకూ ఆరు గ్యారెంటీల ద్వారా లబ్ధి పొందే అవకాశం లేనట్లేనా, ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నా, ప్రజలకు వస్తున్న అనుమానాలను నివృత్తి చేయడానికి మార్గం లేకుండాపోయింది. ప్రజాపాలన ప్రోగ్రామ్‌లో దరఖాస్తులను స్వీకరించడంతో ప్రభుత్వ సిబ్బంది బిజీ అయిపోయారు. రైతుభరోసా స్కీమ్ భూముల వివరాలు వేర్వేరు గ్రామాల్లో ఉన్నట్లయితే ఆ భూముల ప్రకారం ఆయా గ్రామాల్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందా, లేక అన్నింటినీ ఒకే దరఖాస్తులో పేర్కొని ఎక్కడో ఒకచోట సమర్పిస్తే సరిపోతుందా స్పష్టత లేదు. ఇంటి యజమాని పేరు మీద సర్వీసు కనెక్షన్ ఉన్నందున లబ్ధి వారికే చేకూరుతుందా, ఒకే కుటుంబానికి చెందిన భర్త పేరు మీద ఇంటి విద్యుత్ కనెక్షన్, భార్య పేరు మీద వంట గ్యాస్ కనెక్షన్ ఉంటే ఒకే ఇంటికి ఈ రెండు స్కీములూ అందుతాయా, ఒకే కుటుంబానికి చెందినవారిగా ఉన్నా వంటగ్యాస్ సిలిండర్ కనెక్షన్‌లు ఎక్కువగా ఉన్నట్లయితే వాటికి వర్తిస్తుందా? కుటుంబం యూనిట్ లేక రేషన్ కార్డు యూనిట్‌కు ఒక్క కనెక్షన్‌కే సబ్సిడీ వర్తిస్తుందా స్పష్టత లబ్ధిదారులకు లభించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీల స్కీములో దరఖాస్తులు చేసుకునే చోటు చేసుకుంటున్న గందరగోళానికి ఏ మేరకు స్పష్టతనిస్తారో వేచి చూడాల్సిందే.

## పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్, జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారంతో కూడిన పని అయినప్పటికీ పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రహీంఖాన్‌గూడ, రాఘవాపురం గ్రామాల్లో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి పేదవాడు గౌరవంగా బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే ప్రతి అర్హులైన వారికి ఆరు గ్యారంటీ పథకాలను వర్తింపజేయాలన్న లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేసి అమల్లోకి తీసుకువచ్చాడన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ ఉచితంగా ఆర్టీసి బస్సులో ప్రయాణించే విధంగా అవకాశం కల్పించిందన్నారు. వైద్యం కోసం రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయంను పెంచి మరింత మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుందన్నారు. నియోజవకర్గంలో అన్ని గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి అన్ని రంగాల్లో గ్రామాలను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. రాఘవాపురంలో మహిళల కోరిక మేరకు బెల్టు షాపులను ఎత్తివేయాలని కోరిన వెంటనే ఉత్తర్వులు జారీ చేసి అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి ఎ.నాగిరెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంపిఓ స్వాతి, సర్పంచులు మంచాల రవికుమార్, రక్తిని స్వప్న కృష్ణ, ఉప సర్పంచు అంబటి మంగమ్మ, చంద్రయ్య, ఎంపిటిసిలు టంటం భార్గవ్, గోళి నరేందర్‌రెడ్డి గుంటిమీది అండాలు అశోక్, జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, బండారు ఆగయ్యగౌడ్ తదితరులున్నారు.

## ధరఖాస్తులను సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



**మునగాల, జనవరి 6 ప్రభాతవార్త**

ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ ధరఖాస్తులను నిర్దేశిత గడువులోగా సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన ధరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ సిబ్బంది ఆన్‌లైన్ నమోదులో ఎలాంటి పొరపాట్లు చేయకుండా స క్రమంగా నమోదు చేయాలన్నారు. సంబంధిత అధికారులు నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

**గుర్రంపోడ్, జనవరి 06, ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పాల్వాయి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల బాధలు తెలిసిన బిడ్డగా ఎలక్షన్స్‌లో భాగంగా ఇచ్చిన హామీల ప్రకారం మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా రాష్ట్రంలోని ప్రజలు బీదరికం అనేది లేకుండా చెయ్యాలని తపనతో 6 గ్యారెంటీ హామీలలోని భాగంగా ఒక్కొక్కటిగా హామీలను అమలు చేయడం జరుగుతుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం పట్ల మన ఆడబిడ్డలంతా ఎంతో సంతోషం వ్యక్తపరుచుతున్నారన్నారు. ఇలా హామీలను ఒక్కొక్కటిగా అతి త్వరలో అమలుపరుస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ, జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, గుర్రంపోడ్ సర్పంచ్ సయ్యద్ మియా, పాల్వాయి సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, పాల్వాయి గ్రామశాఖ అధ్యక్షులు మాచిన చిన్న వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు, వెంకటాపురం అచ్చాలు, గిరి శ్రీను, పాలోజు శ్రీను,




బొడ్డుపల్లి లింగయ్య, జోగు శ్రీను, కుమ్మరి శాలివాహన మండల అధ్యక్షులు వెంకటాపురం విష్ణుతదితరులు పాల్గొన్నారు.

# పూర్తి అయిన ధరఖాస్తుల స్వీకరణ

**కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలకు గత నెల 28వ తేదీ నుండి 6వ తేదీ వరకు నిర్వహించిన ధరఖాస్తుల స్వీకరణ శనివారం ముగిసింది. మున్సిపల్ పరిధిలో వార్డుల వారీగా మండల పరిధిలో గ్రామాల వారీగా ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ధరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు. మున్సిపల్ కమీషనర్, ఎంపిడివో, తహసీల్దార్ టీమ్‌లుగా ఏర్పడి ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 6వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని 35 వార్డులలో 20895 ధరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్ తెలిపారు. మండల పరిధిలోని 16 గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల నుండి 13584 ధరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపిడివో విజయశ్రీ తెలిపారు.

## వికసిత్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న ఆవిష్కరించారు. వికసిత్ భారత్ పేరుతో ముద్రించిన ఈ క్యాలెండర్‌ను డిండి సర్పంచితోపాటు ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, నోడల్ ఆఫీసర్,ఎఎన్ఎం రుక్సానా, సరిత, సలీతం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం తగదు

కట్టంగూర్,జనవరి 7,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజా పాలన పేరుతో ఏర్పాటు చేసిన గ్రామసభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో మారాయని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఇస్మాయిల్‌పల్లి ఉప సర్పంచి జాల ఆంజనేయులు ఆరోపించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నిర్వహించారని స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలతోనే సమావేశం నిర్వహించారన్నారు. ఉపసర్పంచి అయిన తనను, వార్డు సభ్యులందరినీ భాగస్వామ్యం చేయకుండా సర్పంచ్ ఇస్టారీతగా వ్యవహరించాలని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తరఫున నిర్వహిస్తున్న గ్రామసభలను కొంతమంది నాయకులు పార్టీ సభల్లాగా వ్యవహరిస్తు న్నారని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా లబ్దిదారుల ఎంపిక పారదర్శకత ఎలా ఉంటుందన్నారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు చిలుకూరు జ్యోతి, నిర్మల, అండాలు, పెంజర్ల నాగరాజు పాల్గొన్నారు.

## దుప్పట్లను పంపిణీ చేసిన ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:



హాలియా మున్సిపాలిటీ పరిధిలోమతిస్థిమితం లేని వారు,యాచకులకు దుప్పట్లను ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మందా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చలి తీవ్రత వల్ల ఇబ్బంది పడుతున్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం బాధ్యతగా ఫీలయ్యారన్నారు. మా సంపాదనలో కొంతైన పేదవారికి సహాయ సహకారాలు అందించాలనే దృఢసంకల్పంతో నిర్మించిన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజేష్, నరేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎమ్మెల్యే పలువురికి ఆదర్శం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:



నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన కుందూరు జైవీర్‌రెడ్డి తనకు ప్రభుత్వం వాహనాల కోసం మూడు స్టిక్కర్లను ఇవ్వగా వాటిని తిరిగి వాపస్ చేస్తున్నట్లు శనివారం ప్రకటించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. దీంతో వారు అయా టోల్‌గేట్లలో శాసన సభ్యుల హోదాలో ఉచితంగా వెళ్లే అవకాశం ఉన్నా సాధారణ వాహనదారుల మాదిరిగానే ఫాస్ట్‌ట్రాక్‌తో వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా గ్రామాల్లోకి వెళ్లే సందర్భంగాలో కూడా తనకు ఎలాంటి రక్షణ అవసరం లేదని పోలీస్ వారికి కూడా చెప్పినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే వినూత్న ఆలోచనతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపాలనతో ప్రజల ముంగిటకు ప్రభుత్వం

కట్టంగూర్,జనవరి 6,ప్రభాతవార్త

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు భిన్నంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటకు వచ్చి అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరిలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన శనివారం మండల పరిధిలో ఇస్మాయిల్‌పల్లిలో నిర్వహించిన గ్రామ సభలు వారు ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వెంటనే చర్యలు చేపడుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల సాయం అందించే పథకాలను ప్రారంభించిందన్నారు.ఆరోగ్యారంటీలను తక్షణమే అమలు చేసే యోచనతో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలనుంచి దరఖాస్తులను తీసుకొని సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామన్నారు. ఇలాంటి పైరవీలకు తావుకుండా అర్హతనే ప్రాతిపదికగా రాజకీయాలకతీతంగా పథకాలను అమలు చేస్తామన్నారు.




గ్రామసర్పంచి పులిగిల్ల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పొరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ(బాబు), పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహా, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య,ఎపిఎం చౌగోని వినోద్,ఎపిఒ కడియం రాంమోహన్,పంచాయతీ కార్యదర్శి సంతోష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాద లింగస్వామి,రేకల శ్రీనివాస్,జానకిరెడ్డి,మర్రి రాజరత్నం,గంజి శంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కట్టంగూర్‌లో చతుర్దశ ఏకాదశి మహాయజ్ఞం

## అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం

కట్టంగూర్, జనవరి 6,ప్రభాతవార్త



లోక కల్యాణం కోసం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో చేపట్టిన వార్షిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వతేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు చతుర్దశ (14వ) లక్ష్మీనారాయణ స్వామి ఏకాదశ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ తెలిపారు. యజ్ఞం అనంతరం అయోధ్యలో ఈనెల 22వ తేదీ శ్రీరామ మందిరం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని అయోధ్య నుంచి పంపిన శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. హోమ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముల వారి అయోధ్య అక్షింతలను స్వీకరించి నారాయణుని కృపకు పాత్రులు కావాలని కోరారు. హోమం మీద కూర్చునేందుకు ఆసక్తి గల భక్తులు తన సంప్రదించాలని కోరారు.

**నేడు అక్షింతల పంపిణీ కార్యక్రమం :** కట్టంగూర్‌లోని లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో అయోధ్య రామున్ని అక్షింతలు పూజ కార్యక్రమం, అనంతరం అట్టి అక్షింతల పంపిణీ కార్యక్రమం కలదని, ఈకార్యక్రమంలో గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆలయకమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, కమిటీ సభ్యులు కోమటిభాస్కర్,ఇతర కమిటీ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణ చేయడం సరైన విధానం కాదు

## జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేకల భద్రాద్రి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీములకు కట్టుబడి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవకముందే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 420 అంటూ ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అధికారంలోకి వచ్చిన వారం రోజులలోనే 6 గ్యారంటీలలో రెండు స్కీములను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఈనెలలో మరో రెండు అమలు చేయడానికి శ్రీకారం చుడుతుందన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులంతా సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేస్తుందని తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు మంత్రి పదవులు దక్కడంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు మాను కోవాలని సూచించారు. క్రిస్టియన్లు ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటారని స్పష్టంచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే క్రిస్టియన్లకు న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల క్రిస్టియన్లు ఎంతో విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు.



## అయోధ్యలో అన్నదానానికి 200 క్వింటాల బియ్యం అందజేసిన ఇమ్మడి

నాగారం, జనవరి 6, ప్రభాతవార్త

అయోధ్యలో ఈనెల 22 జరిగే రామ మందిరం ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టపనను పురస్కరించుకొని అయోధ్య రామయ్య సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య శనివారం అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి 200 క్వింటాళ్ల బియ్యాన్ని అందచేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా 200క్వింటాల (రూ.10లక్షల విలువగల) బియ్యాన్ని అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి అందజేయనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కోట్లమంది భక్తులు రామ మందిర ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటారని,వారికి అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం అమర్నాథ్ సేవా సమితీ సభ్యులు ఇమ్మడి సోమనర్సయ్యను శాలుశాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అమర్నాథ్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ చికోటి మధుసూదన్, నిర్వాహకులు నల్ల చంద్రం, కాశం విశ్వనాథ్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)



మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రజాభవన్(క్యాంపుకార్యాలయం)లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం కార్యకర్తలు, నాయకులతో పాటు వేలాదిమంది అభిమానులతో భారీ ర్యాలీగా తరలివచ్చి వేదపండితుల వేదమంత్రోత్సరణల మధ్య సంప్రదాయబద్ధంగా నూతన క్యాంపు కార్యాలయంలో ప్రవేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు కొరకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మకుండా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. గత పదేళ్ల గడీల పాలనకు చరమగీతం పాడిన ప్రజలు ప్రజా పాలన కోరుకున్నారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన అభయహస్తం పథకంలో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, చేయూత ఇందిరమ్మ పథకాలకు శ్రీకారం చుట్టి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను చేపట్టిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఎల్లవేళలా తమ సమస్యల పరిష్కారం కొరకు తమ ఇంటి బిడ్డగా భావించే తనను ఎప్పుడైనా కలవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైల్యాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, నా య కులు సార్రెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్, ఉట్ల వెంకటేశ్వర్‌రావు, సిద్దూనాయక్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, దైద మురళిమోహన్, జంగా వెంకన్నయాదవ్, వలసాని అర్జున్‌యాదవ్, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10లోగా పెండింగ్ చాలానాలు చెల్లించండి,రాయితీలు పొందండి

## -ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్

మిర్యాలగూడ క్రైం, జనవరి 6 ప్రభాతవార్త

గత ఏడాది డిసెంబర్ 25 వరకు తమ వాహనాలపై వివిధ రకాలుగా పెండింగ్‌లో ఉన్న చాలానాలను ఈనెల 10 లోపు చెల్లించి భారీ రాయితీని పొందాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు. శనివారం స్థానికంగా అ యన మాట్లాడుతూ పోలీస్‌శాఖ అధ్వర్యంలో చేపట్టిన ఈమెగా డిస్కౌంట్ భోనంజ సందర్భంగా కారు భారీ వాహనాలపై 60శాతం ద్వి చక్రవాహనాలు, ఆటోలపై 80శాతం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వాహ నాలపై 90శాతం రాయితీలను పొందే అవకాశం ఉన్నందున సద్వి నియోగం చేసుకోవాలని వాహ నదారులను కోరారు. చాలానా రుసు మును పేటీఎం, టిఎస్‌ఆన్‌లైన్, ఈచలానా, మీ సేవల ద్వారా చెల్లించవచ్చున్నారు.





# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త





ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మండల టీమ్‌లీడర్, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం హట్యాతండాలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం 6గ్యారంటీల దరఖాస్తుల కార్యక్రమాన్ని టీమ్‌లీడర్ కరుణాకర్‌రావు, ఈసి కళావతి, సర్పంచ్ లచ్చిరాంలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కడియం ఇజ్రాయిల్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అంగన్‌వాడీటీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 6 వరకు గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేసుకోవాలి

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డిగ్రీపూర్తి చేసిన వారు ఫిబ్రవరి 6 వరకు ఓట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ, సహాయ ఎన్నికల అధికారి చెన్నయ్య కోరారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 30న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ గుర్తించిన సంస్థల్లో 2020 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ తత్సమాన విద్య పూర్తి చేసిన వారంతా విధిగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్లు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు దరఖాస్తులు అన్ని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఉచితంగా అందుబాటులో ఉంచామని, ఆన్‌లైన్‌లో కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. గ్రాడ్యుయేట్లు తమ ఒరిజనల్ పత్రాలతో గెజిటెడ్ అధికారి ద్రువీకరణతో ఫారం-18 దరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఫిబ్రవరి 24న ముసాయిదా జాబితా ప్రదర్శిస్తామని, తప్పుడు సమాచారంతో ఓటర్లుగా నమోదు అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఓ రాధ, ఎన్నికల డిటి కల్పన, షరీఫ్, అఫ్రోజ్, ఫని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిదాసు జయంతి

కొండమల్లేపల్లి 06 ప్రభాతవార్త



జై భీమ్ నినాదం సృష్టికర్త హరిదాసు జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, దళిత రత్న అవార్డు గ్రహీత బుర్రి వెంకన్న మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాసిక్‌లోని కలరం నల్లరాముని దేవాలయ ప్రవేశ ఉద్యమంలో పాల్గొంటున్న సత్యాగ్రహులను ఉత్తేజపరచడానికి ఇచ్చిన నినాదం జై భీమ్ బల్ భీమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ధర్మపురం శ్రీను, ఎంఆర్‌పిఎస్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పేరిక విజయ్‌కుమార్, జిల్లా రాములు, అందుగుల పరమేష్, ఎల్లా స్వామి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తంకు భారీగా దరఖాస్తులు

కొండమల్లేపల్లి 06 ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం ఐదు గ్యారెంటీలతో పాటు ఇతర అవసరాల కోసం మండల పరిధిలోని 26 గ్రామాల నుండి భారీగా దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ బాలరాజురెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 9209 ఆవాసాలకు గాను ఐదు గ్యారంటీల కొరకు 107 దరఖాస్తులు రాగా ఇతర అవసరాల కోసం 1379 దరఖాస్తులు వచ్చాయని మొత్తం అన్ని దరఖాస్తులు కలిపి 11,486 వచ్చినట్లు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం వచ్చిన అన్ని దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా కంప్యూటరీకరణ చేసి దరఖాస్తు దారులందరికి లబ్ధి చేకూరేటట్లు చూస్తామని అన్నారు.

# నూతన రేషన్ షాప్ మంజూరు చేయాలి

త్రిపురారం,6జనవరి,(ప్రభాతవార్త:



మండలంలోని సత్యంపాడు గ్రామ పంచాయతీకి నూతనంగా రేషన్ షాప్ మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ధనావత్ పద్మ ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ ఆర్డీవో బి.చెన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయితీల ఆవిర్భావం సందర్భంగా ఏర్పడిన సత్యంపాడు గ్రామ పంచాయతీలోని గిరిజన వినియోగదారులందరూ రెండు కిలోమీటర్ల దూరంలో గల చెన్నాయిపాలెంకు నిత్యావసర సరుకుల కోసం వెళ్లాల్సివస్తుందని సుమారు 200ల రేషన్‌కార్డులు గల తమ గ్రామ పంచాయతీకి ప్రత్యేక రేషన్ షాపును మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామ్‌కోటి నాయక్, హనుమంతు, రవి, బాలు,సాయి,విద్యాసాగర్, జవహర్‌లాల్, ఉన్నారు.

# ఈ నెల 10లోగా పెండింగ్ చాలానాలు చెల్లించి,రాయితీలు పొందండి

## ఎస్ఐ కైకూరి వీరశేఖర్

తిప్పర్తి,6జనవరి,(ప్రభాతవార్త):



గత ఏడాది డిసెంబర్ 25 వరకు తమ వాహనాలపై వివిధ రకాలుగా పెండింగ్‌లో ఉన్న చాలానాలను ఈ నెల 10లోగా చెల్లించి,భారీ రాయితీలు పొందాలని ఎస్ఐ కైకూరి వీరశేఖర్ కోరారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మెగా డిస్కౌంట్ బొనాంజ సందర్భంగా కారు, భారీ వాహనాలపై 60శాతం, ద్విచక్ర వాహనాలు, ఆటోలపై 80శాతం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వాహనాలపై 90శాతం రాయితీలను పొందే అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని వాహనదారులను కోరారు. చాలానా రుసుములను పేటీఎం, టీఎస్ ఆన్‌లైన్ ఈ చలానా, మీసేవల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.

**విద్యుత్ నియంత్రిల చోరీపై కేసు నమోదు:**

మండలంలోని రాజేంద్ర నగర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీకి గురైన విద్యుత్ నియంత్రికల ఘటనపై రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరీ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు,ఘటనలపై ఎలాంటి సమాచారం తెలిసినా పోలీసులకు తెలపాలని గ్రామాలలో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని, వాటి ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు ఆయన వెంట ఏఎస్ఐ రామయ్య,తదితరులు ఉన్నారు.

# ముగిసిన ప్రజా పాలన

తిప్పర్తి,6జనవరి,(ప్రభాతవార్త):

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో శనివారం ముగిసింది. గత నెల 28నుండి ఈ నెల 6 శనివారం వరకు 32 గ్రామ పంచాయతీలలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ, ఎంపివో దూపాటి భిక్షం రాజు ,మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు వి.సత్యప్రభల ఆధ్వర్యంలోని అధికారుల బృందం స్వయంగా ప్రజలవద్దకు వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు భరోసాకు సంబందించిన ధరకాస్తులను లబ్ధిదారులనుండి స్వీకరించారు. శనివారం మండలంలోని రాజేంద్రనగర్,కుంకుడు చెట్టు తండాలలో స్థానిక సర్పంచులు గుండ్లపల్లి సునీత వెంకట్‌రెడ్డి, రాత్ల నాగలక్ష్మి, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి. మండడి అలివేలుతో కలిసి ఎంపిపి అనుముల పాండమ్మ , జడ్పీటిసి ధనావత్ భారతిలు ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గత పదేళ్లుగా అమలుకు నోచుకోని సమస్యల పరిష్కారం కొరకు స్వీకరించిన 11822 ధరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు గార్లపాటి వెంకట్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,ఏపివో శ్యామల, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, వివిధ శాఖల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు,లింగం రాధిక, మండడి సతీష్‌రెడ్డి ,సింగం శంకర్, కందిమళ్ల నరేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల దీవెనలతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె,6జనవరి,(ప్రభాతవార్త):

శ్రీ సీతారామ చంద్ర స్వామి దీవెనలతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శనివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం,ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడికి వేడుకున్నామన్నారు. ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వివిధ గ్రామాలనుంచి వచ్చిన భక్తులతో సందడి నెలకొంది.అనంతరం దేవాలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, జడ్పీటిసి పుల్లారావు, మండల పార్టీ అధ్యక్షుడు



సంతోష్‌రెడ్డి, మహిళా నాయకురాలు నంద్యాల అరుణ, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సామ చిన్న వెంకటొరెడినడ, పులి ఈదయ్య, మామిడి వెంకటేశ్వర్లు, ఆరవపల్లి గణేష్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మోత్కూర్ (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ 6 గ్యారంటీ పథకాలను అర్హులైన నిరుపేదలందరికీ అందే విధంగా మండల స్థాయి అధికారులు నిబద్ధతతో పని చేయాలని మండల ప్రత్యేక అధికారి బి.యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పొడిచేడు గ్రామ సర్పంచ్ పేలపూడి మధు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అందుకు ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని కోరారు. శనివారం మోత్కూర్ మండలంలోని పొడిచేడు గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్పంచ్ పేలపూడి మధు అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 770 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దీటి సంధ్యారాణి సందీప్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, ఉప సర్పంచ్ కప్పె వెంకటేష్, వార్డు సభ్యులు, ప్రజాపాలన నియోజకవర్గ ఇంచార్జి మన్య నాయక్, తహసిల్దార్ రామ్‌ప్రసాద్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, ఎంపీఓ రవూఫ్ అలీ, ఆర్ఐ శ్రీనివాస్, ఏఓ స్వప్న, ఏఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చిన్నం కిరణ్, మండల స్థాయి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## అదుపుతప్పి రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సుబోల్తా

మోతె,6జనవరి,(ప్రభాతవార్త):



డిసిఎంను తప్పించబోయి రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు బోల్తా పడిన సంఘటన మండల పరిధిలోని మామిళ్లగూడెం, హుస్సేనాబాద్ గ్రామాల మధ్య 365 బిబి నేషనల్ హైవేపై శనివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం హైదరాబాద్‌నుంచి ఖమ్మం వెళుతున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ హుస్సేనాబాద్ గ్రామం దాటగానే రహదారిపై డిసిఎంను ఢీకొని బస్సు అదుపుతప్పి రోడ్డు అవతలివైపు కిందికి దూసుకెళ్లింది.దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.బస్సులో ఆ సమయంలో 7గురు ప్రయాణికులు ఉన్నారు.వారంతా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## శ్రీరామ నామ జపంతో మార్మోగిన రాజాపేట

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలో శనివారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం భక్తజన సందోహంతో శ్రీరామ నామ జపం చేస్తూ గడపగడపకు చేపట్టారు. ఈ సందర్భంగా అన్ని వాడల నుంచి అన్ని కులాల వారు పిల్లలు, పెద్దలు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ విరమణ పొందిన వారు, ఆర్ఎస్, భజరంగ్ దళ్, సత్యసాయి సేవా సమితి, నేస్తం యూత్, అంబేద్కర్ యూత్, ఇతర యువజన సంఘం సేవా సమితి సభ్యులు, అన్ని పార్టీల వారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా సంతోషంగా పాల్గొన్నారు. గ్రామంలోని సుమారు 100 నివాస గృహాలలో ఇంటింటికి అయోధ్య శ్రీరాములోరి పాదస్పర్శ పవిత్ర అక్షింతలు అందజేశారు. మొదటగా రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అక్షింతల కలశాలకు, ధ్వజాలకు, అయోధ్య నుంచి వచ్చిన ఫోటోలు, కరపత్రాలకు ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గావించారు. అక్షింతల కళశాలను పూలతో అలంకరించి ధ్వజాలను చేత పట్టుకుని భక్తజనులందరూ శ్రీరామ నామస్మరణతో గడపగడపకు బయలుదేరారు. ప్రదర్శనగా ప్రధాన వీధుల గుండా సామూహికంగా మహిళలు, మంగళహారతులతో రాగా పండుగ వాతావరణంలో గ్రామమంతా కలిసి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని వివిధ ఆలయాల అర్చక స్వాములు బ్రాహ్మణోత్తములు మఠంల రామేశ్వర్ దాస్, వైరాగ్యం చంద్రశేఖర పంతులు, మధుసూదన రావు పంతులు, రాపాక భాగ్యలక్ష్మిలు మంత్రోచ్చారణలు చేస్తూ ఇంటింటికి అయోధ్య అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలోని మహిళలు స్వాగతం పలికారు. భజనలు చేస్తూ శ్రీరాముని స్మరిస్తూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఒక్కరూ చేపట్టాల్సిన పూజా కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికి జెండా అయోధ్యరామాలయ చిత్రపటం కరపత్రం అందజేశారు. ఈనెల 22వ తేదీన శ్రీరామకృష్ణ సాయి మందిరం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, ప్రత్యేక పూజలు జరుగుతాయని, అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని ఆలయాలలో దేవత మూర్తుల దర్శనాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామ పొలిమేరలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం నుంచి గడపగడపకు అక్షింతల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అయోధ్య రామ జన్మభూమి అక్షింతలు నేరుగా ఇంటికి రావడం తాము చేసుకున్న అదృష్టమని, శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సమయంలో తాముండడం జన్మ ధన్యమైందని ప్రజలు సంతోషంగా తెలియజేశారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వలిగొండ, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్‌రాజు అధికారులు ప్రజలకు సూచించారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమం మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో నిర్వహిస్తున్న క్యాంపులో వారు పాల్గొని మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మండల ఇంచార్జ్ శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో గీతారెడ్డి, ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, ఏపీవో పరుశురాం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా నర్సాపురం, దుప్పల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ మనోహర్, ఏపీవో జాని తదితరులు ప్రజల వద్ద నుండి ధరఖాస్తులు స్వీకరించారు.



# ముగిసిన ప్రజాపాలన కార్యక్రమం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ప్రజాపాలన అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం 6వ తేదీతో ముగిసిందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జూనుకల శ్యాంసుందర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దయ్యం బండ తండా, కోనాపురం, వెంకటాపురం, వేల్పుపల్లి గ్రామాల్లో ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగిసిందని అన్నారు. ప్రజలు ఇట్టి అవకాశాన్ని మంచిగా సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, సర్పంచులు కల్లూరి ప్రభాకర్ రెడ్డి, గుడిపాటి వాణిశ్రీ అమరసింహారెడ్డి, పసుల అండాలు, లలితా శ్రీనివాస్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎవో దుర్గేశ్వరి, ఏఈ తులసి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉపాధి హామీ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ప్రతినెల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

పాఠశాలలో ప్రతినెలా తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ పెసరు లింగారెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మండల ప్రాథమిక పాఠశాల సముదాయ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు నిరంతర అభ్యాసకుడని, ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం చాలా ఉత్సాహంగా బోధన చేయాలని, ఎఫ్ఎల్ఏంలో అలైట్మెంట్ ప్రకారము బోధన జరగాలని, విద్యార్థుల ప్రగతిని ప్రతినెల సంబంధిత యాప్‌లో అప్లోడ్ చేయాలని, సిడబ్ల్యూఎస్ఎన్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ తుర్కపల్లి జిహెచ్ఎం ఆర్.శ్రీనివాస్, దత్తాయపల్లి జిహెచ్ఎం స్వరూపారాణి, వాసాలమర్రి



జిహెచ్ఎం బాలమణి, మండల పరిధిలోని ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీ భవనాన్ని నిర్మాణం మోక్షం ఎప్పుడో

**ఆలేరు, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపల్ పరిధిలో పాత మున్సిపల్ భవనం నూతన భవనంకు మోక్షం ఎప్పుడో అని బీజేపీ నాయకులు బందల సుభాష్ డిమాండ్ చేశారు. శనివారం పాత మున్సిపల్ భవనం కూల్చివేసిన స్థలాన్ని పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరు మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న ఆలేరు పట్టణంలో నాలుగు సంవత్సరాల క్రితం నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడిందని కొత్తగా ఏర్పడిన పాలకవర్గం పాత భవనం శిథిలావస్థకు చేరిందని, రెండు సంవత్సరాల క్రితం ప్రజలు ప్రతిపక్ష పార్టీలు మున్సిపాలిటీ భవనాన్ని కూల్చివేయకుండా తరలించవద్దన్నా అనంతరం నూతన భవనానికి నిధులు కేటాయించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసి గత సంవత్సరం ఎన్నికల దృష్టిలో సెప్టెంబర్‌లో నిధులు మంజూరైనట్టు మాజీ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని, అసలు ఈ భవనానికి ఎన్ని రూపాయల నిధులు మంజూరైనట్టు కూడా స్పష్టత లేదని, ఇప్పుడు ప్రభుత్వం మారిందని, గతంలో ఈ భవన నిర్మాణ కోసం విమర్శలు చేసిన కాంగ్రెస్ వారు అధికారంలోకి రావడం జరిగిందని, వీరైన టెండర్లను పిలిచి గుత్తేదారుకు పనులు అప్పజెప్పి తొందరగా భవన నిర్మాణం పూర్తి చేసి నూతన మున్సిపాలిటీ భవనం అ ందు బాటులోకి తేవాలని కోరారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆం దోళ న చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమిషెటి మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ధరఖాస్తుల ఆన్‌లైన్ విధానాన్ని పరిశీలించిన మున్సిపలన అడ్మిన్ట్రిసేషన్ అధికారి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో అప్లికేషన్‌లను ఆన్లైన్‌లో ఎంటర్ చేయు విధానాన్ని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఎంఏ మాట్లాడుతూ.. తప్పులు లేకుండా అప్లికేషన్స్ ఆన్లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం

**వలిగొండ, ప్రభాతవార్త ::**

మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెంఇన రాశీరు పార్వతమ్మ ఆకస్మికంగా మృతిచెందగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ. 5వేల ఆర్ధిక సహాయం ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు.

# కట్కూరి రామచంద్రరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కెఆర్ భవన్‌లో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ మోత్కూర్ మండల కౌన్సిల్ కట్కూరి రామచంద్ర రెడ్డి(కెఆర్) 42వ వర్ధంతి సందర్భంగా కేఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. కట్కూరి రామచంద్రారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలోపేతం కావడానికి నిరతరం కృషి చేవారని, ఈనాటి యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకొని పేద ప్రజల పక్షాన పోరాడడానికి సిద్ధం కావాలని, కమ్యూనిస్టు పార్టీ, దాని అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలని అప్పుడే ఆ నాటి అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పైల యాది రెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుఉల్కరం మల్లేష్, గీత పని, వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీనరసయ్య, ప్రజానాట్యమండలి పట్టణ నాయకులు గొలుసుల యాదగిరి, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, బీసీ సంఘం మండల నాయకులు పెండెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షింతల వితరణలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన రాజాపేటలో అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ గడపగడపకు నిర్వహిస్తున్న సందర్భంలో శనివారం ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అక్షింతల కలశాన్ని తలపై పెట్టుకుని ప్రదర్శనలో పాల్గొని తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయోధ్య రాముని అక్షింతలు మోయడం తన జన్మ ధన్యంగా భావించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన వారికి అందించాలని సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి కోరారు. శనివారం మండలపరిధిలోని వేపలసింగారంలో గ్రామకార్యదర్శి నాగమణితో కలిసి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. గత ఆరు రోజులుగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి నిరుపేదలైన వారిని గుర్తించి, రేషన్‌కార్డుతోపాటు ఆరు గ్యారంటీ పథకాలు అందించి నిరు పేద కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గత ఆరురోజులుగా గ్రామ ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించిన ప్రజాపాలన అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు సాముల హరిలీలబ్రహ్మారెడ్డి, కర్నె రామ్మోహన్‌రెడ్డి, రెక్కల



శం భిరెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, అన్నెం కొండారెడ్డి, వెంకటాచారి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన

*నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికిస్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి ఒక కుంట స్థలం విరాళం ఇవ్వగా సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనానికి వేదపండితులు ఓంకార్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర, జిల్లా, మండల, స్థానిక రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకుల సమక్షంలో వేదమంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డిలు మాట్లాడుతూ నేరేడుచర్లలో ఈ భవన నిర్మాణంతో హుజూర్‌నగర్ నియోజకవర్గ ంలో అన్ని మండలాల రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలకు భవనాలు సమకూరతాయని, రాష్ట్రంలో, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పక్కాభవనాలు కలిగిన నియోజకవర్గం హుజూర్‌నగర్ కావడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాంబాబు, జిల్లా కోశాధికారి హమీద్‌ఖాన్, జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా కౌన్సిలర్ పి.చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు సిహెచ్.పూర్ణచంద్రారెడ్డి, కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ, భవన నిర్మాణకమిటి అధ్యక్షుడు పులిజాల వెంకటరమణారావు, కార్యదర్శి బుద్ధారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి



చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కమిటిసభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, పట్టణ సిపిఎం కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, తెలుగుదేశం నాయకుడుయడవెల్లి వెంకటరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు జిలకర రామస్వామి, లక్ష్మారెడ్డి, చావా వీరభద్రరావు, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, కొప్పుల రంగారెడ్డి, అంకతి అప్పయ్య, సీతారాములు, జన్నారెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన

## ఎనిమిదిరోజులపాటు దరఖాస్తుల స్వీకరణ

*నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో డిసెంబర్ 8 నుండి జనవరి 6వరకు ఎనిమిది రోజులు నేరేడుచర్ల మండలం, పట్టణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాలలో దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపాల్టీపరిధిలో మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డిలుమండలంలోని గ్రామాలలో తహసిల్దార్ సురిగి సైదులు, ఎండిఓ బి.శంకరయ్యలు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని 15వార్డులలో, మండలంలోని 17 గ్రామపంచాయితీలలో ప్రకటించిన తేదీలలో అధికారులు పర్యటించి దరఖాస్తులు తీసుకోగా, ఇతర రోజుల్లో సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు. శనివారం 15వవార్డులో



నిర్వహించిన ప్రజాపాలనలో మున్సిపల్ చైరమ్రన్ చందమల్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, కుంకు సులోచన, షేక్ బాషా, రణపంగు నాగయ్య, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీఉపసర్పంచ్ కుంకు శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, వార్డ్ అధికారి కల్పన, వైద్యసిబ్బంది జిఎం నర్సయ్య, ఆర్‌పి నాగమణి, ఆశవర్కర్ తులసి తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే పేదలకు ఇందిరమ్మ పథకాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ త్వరలోనే ఇందిరమ్మ పథకాలైన ఆరు గ్యారంటీలు అందుతాయని టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషా అన్నారు. శనివారం పట్టణంలోని 16, 17, 18, 19 వార్డులలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు తిరిగి 4నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, కారింగులవెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటనారాయణ, రాములు, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, వినోద్, జానిమియా తదితరులు పాల్గొన్నారు.






# జనవరి 9న వాహనాల వేలం

## ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్‌పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 40 వాహనాలను జనవరి 9న బహిరంగవేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ వేలం జిల్లా ఎక్సైజ్ అధికారి కె.అనిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిఐ తెలిపారు. వేలంలో పాల్గొనదలచినవారు హుజూర్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో జనవరి 9న ఉదయం 9గంటలకు ముందస్తుగా ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరునికి పాలాభిషేకములు

*మేళ్లచెరువు జనవరి 6 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్వామివారికి పాలాభిషేకములు, అమ్మవార్లకు అష్టోత్తరశతనామార్చనలు, సప్తహారతులు, 22వభాగం తిరుప్పా వైపాశురపఠనములు, ప్రవచనములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీవో

*నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతం*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో డిసెంబర్ 28నుండి నేటి వరకు వచ్చిన దరఖాస్తులను నేరేడుచర్ల మున్సిపాల్టీ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని శనివారం హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. మున్సిపాల్టీలోని 15 వార్డుల్లో వచ్చిన దరఖాస్తులను 12 మంది కంప్యూటర్ ఆపరేటర్లచే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభించి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చి అన్ని పేర్లను ప్రజాపాలన ప్రభుత్వసైట్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వల్లాల గ్రామం శివాలయంలో రాజగోపురం శంకుస్థాపన

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తుంగతుర్తి శాసన సభ్యులు

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి వారి ఆలయం ముందర రాజగోపురం శంకుస్థాపన కార్యక్రమంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించి గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించే హెల్త్ సెంటర్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య, వైద్యం మొదలుకొని అన్ని గ్రామాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకపోయేందుకు అధికారులు ప్రజలు అందరు సహకరించి నియోజకవర్గాన్ని మంచి అభివృద్ధిలో భాగంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలను, ఆలయ అర్చకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్, మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరంరెడ్డి, జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, ఎంపిటిసి మాదగోని కవిత రామలింగయ్య, మాదారం ఎంపిటిసి నోముల జనార్ధన్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్, ఉప సర్పంచ్ గుండ్లపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు



బొడిగె వెంకటేశ్వర్లు, భూపతి మంగమ్మ వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు జంగిలి మారయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు జోలం మహేష్ యాదవ్, నాయకులు పన్నాల సత్తిరెడ్డి, మాదగోని అంజయ్య, గుండ్లపల్లి శంకర్, వార్డు సభ్యులు జోలం రమేష్ రాధిక, ఎల్లంల ప్రమీల రమేష్, జాల మహేష్, ఆడెపు సంతోష గిరి, కొంపల్లి జానయ్య, తుక్కాని శంభురెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నరిగె ఆంజనేయులు, గుండ్లపల్లి నాగేందర్, శ్రీను, మనోహర్, బొంత నరేష్, గుండ్లపల్లి ఉపేందర్, మోహన్, సాయి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం 24వ వార్డులో మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్ సంక్షేమ పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో పాల్గొన్న ఉద్యమకారులపై ఉన్న కేసులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వమే రద్దు చేసిందన్నారు. ఉద్యమకారులకు ప్రత్యేక పథకాలను సైతం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఆకుల నర్సింహారావు, ఉపేందర్‌రెడ్డి, సునిత,మేరీ, వల్లపుదాసు లక్ష్మయ్య, గుంజ శ్రీను, ప్రతికంఠం నర్సరాజు, ఎండి.ముఖీత్, నాగవెల్లి శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*

శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలుకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు అభయహస్తం ప్రజా పాలన గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అర్హులైన పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒకరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, గ్రామ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమరంరెడ్డి, ఉట్కూరు గ్రామశాఖ అధ్యక్షులు కుర్ర లింగయ్య,



పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్, ఆశా వర్కర్లు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల అధికారులకు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*



గత ఆరు రోజులుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా పలు వార్డులలో ప్రజాపాలన అధికారులుగా పనిచేసిన అధికారులను నాయకులు చిరు సన్మానంచేసి అభినందనలు తెలిపారు. పట్టణంలోని 14, 18వ వార్డులలో పని చేసిన అధికారులను, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డిను 14వ వార్డ్ కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి వెంకటేష్, కోలపూడి యోహాన్, స్థానిక నాయ కులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆధికారి చంద్రకళ, అంగన్వాడి టీచర్ రేణుక, ఆశ, బి.సంధ్య, ఆర్‌పి నళిని, దుగ్గి సైదులు, మామిడి అశోక్‌కుమా ర్, పెద్దారపు రామకృష్ణ, లక్ష్మాచారి, అబ్రహా ం, సోమగాని కృష్ణ, రాజా,శ్రీను, ఎర్రమ్మ, బోడయ్య తదితరులు పాల్గొన్నారు. 11వ వార్డులోని జామవానగర్‌లోని ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో ముగింపు కార్యక్రమంలో కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వర్లు, మంద వెంకటేశ్వర్లు, చింతియాల నాగయ్య, కస్తాల సైదులు, మేళ్లచెరువు ముక్క ంటి, రెడపంగు రాము, కస్తాల రవి, కందుకూరి రాము, సోమపంగు వీరబాబు, 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డ్ అధికారులు బండ్ల అన్నపూర్ణ, మెరిగె ముత్యాలు, తెల ్లబోయిన హేమలతలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో నలమాద ఉమ, సరిత, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, సంపత్, ఒర్సు వెంకన్న, తోట ఉపేందర్, షేక్ యూసుఫ్ తదితరు లు పాల్గొన్నారు

## ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

### సిపిఐ డిమాండ్

*నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్య.కా.సం. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన నేరేడుచర్లలోని ప్రజాపాలనకేంద్రంలో వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో అధికారులు గ్రామాలలో ప్రజలనుండి దరఖాస్తు స్వీకరిస్తున్నారని, స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సమయం తీసుకోకుండా వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం కూడా సమగ్ర సర్వేపేరుతో అనేక సమస్యలను సర్వేచేసి ఒక సమస్యను కూడా పరిష్కరించలేదని ఈ ప్రభుత్వం కూడా వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని లేనిచో ప్రజలు అనేక ఇబ్బందులు అనుభవించాల్సి వసు ్తందని వారన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఒక్క సమస్యకూడా



పరిష్కారం కాకుండా ఇల్లు, రేషన్‌కార్డు, భూమి లేకుండా అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, ఈ ప్రభుత ్వం అయినా అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యారమాద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థినీవిద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.బి.ఎస్.కె మెడికల్ ఆఫీసర్ ఎస్‌కె.ఆరీఫ్ మాట్లాడుతూ శీతాకాలంనుండు ప్రబలే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, శీతాకాలంలో వ్యాపించే వ్యాధులపై విద్యార్థినీ విదా ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు బట్టుమధు, ఆర్.బి.ఎస్.కె ఫార్మ సిస్ట్ వి.నాగరాజు, ఏఎన్ఎం.వరలక్ష్మి, ఉపాధ్యాయులు వై.నరసకుమారి, ఎం.సైదులు, ఆర్.శౌరి, కె.వెంకటేశ్వరరావు, ఎ.అన్నపూర్ణ, పిడి.రవి, కృష్ణప్రసాద్, కల్పన, కె.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసరావు, లాల్‌సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.



# శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన నల్లగుంట

### అంగరంగ వైభవంగా అక్షింతల శోభాయాత్ర



**వెంకటాపూర్, జనవరి 6, ప్రభాతవార్త :**
శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సంచాలన సమితి నల్లగుంట గ్రామంలో శ్రీరామ స్పర్శ పూజిత అక్షింతల శోభాయాత్ర శనివారం అంగరంగ వైభవంగా భగవద్వజాలతో రామనామ సంకీర్తనతో మారుమోగింది. చిరుతల రామయణ భజన బృందం, కోలాట బృందాల భక్తి పాటలతో గ్రామ ప్రజలు తన్మయత్వంతో మంగళహారతులతో కొబ్బరికాయలు కొట్టి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామస్తులు భక్తి పారవశంతో పురవీధుల్లో ఊరేగింపుగా శ్రీ సీతారమ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి చేర్చి ఆలయ పూజారి అక్షింతలు కలిగిన కలశాలకు ప్రత్యేక పూజ నిర్వహించి రామ భక్తులు, హనుమాన్ భక్తులు గ్రామంలో ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది. గ్రామం మొత్తం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మందల చిన్న వెంకట రమణారెడ్డి, సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ భూక్య శంకర్, వైస్ ఎంపీపీ మునిగంటి తిరుపతి రెడ్డి, గురు స్వామి నాగుల రవి, ఆలయ కమిటీ చైర్మన్ మందల మధూకర్ రెడ్డి, పి. సంజీవరెడ్డి, పి. దీపక్, ఎం. ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జనగాం రవీందర్, సునీత సతీష్, వీడిసి అధ్యక్షులు మోరే లింగ స్వామి, పి. మధుసూదన్ రెడ్డి, కె. రమేష్, కె. కృష్ణ మూర్తి, పోతుగంటి సంజీవరెడ్డి, భూక్య జవహర్ లాల్, బి. రాజు, ఎం. రవి, ఈ. బద్రి, గువ్వ సూరయ్య, గట్టు ప్రశాంత్, జె. రాజమ్మ, ఈ. రాధమ్మ, జి. భారతి, సిహెచ్. లచ్చుమ్మ, టి. శ్రీధర్, డి. మదనమ్మ, ఎం. మల్లయ్య, కె. నరసింహా రెడ్డి, బి. సత్యపాల్ రెడ్డి, ఆర్. నర్సయ్య, బి. శంకర్, కె. దేవేందర్ రెడ్డి, జి. మురళి, శ్రీరామ జన్మభూమి సమితి మండల ప్రముఖ్ రామగిరి శ్రీనివాస్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## జీపీ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి



**కొత్తగూడ జనవరి 6 ప్రభాతవార్త**
గ్రామపంచాయితీ సిబ్బంది వేతనాలు వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శినివారం మండల కేంద్రంలో జీపీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయితీలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 8 నెలల నుండి 20 నెలల వరకు వేతనాలు అందక సిబ్బంది అనేక కష్టాలు పడుతున్నారని,జిల్లా కలెక్టర్, డిపిఓ, డిఎల్‌పిఓ తదితర సంబంధిత ఆధికారులు వెంటనే స్పందించి వారికి వేతనాలు విడుదల చేయాలని అన్నారు. సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు కొన్నిచోట్ల సిబ్బందికి వేతనాలు ఇవ్వకుండా జాప్యానికి కారణం అవుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నరేందర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన వనప్రేమి ఉపాధ్యాయుడు

**కొత్తగూడ జనవరి 6 ప్రభాతవార్త**
ములుగు క్యాంపు కార్యాలయంలో శనివారం వనప్రేమి ఉపాధ్యాయుడు పులుసం సాంబయ్య పంచాయితీ రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ను మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం అటోబయోగ్రఫీ పుస్తకం(వింగ్స్ ఆఫ్ ఫైర్) ను సీతక్క కు బహుకరించారు. ఏపిజే అబ్దుల్ కలామ్ ఆత్మ కథ పుస్తకం ఇవ్వడం ఆయన మధ్యతరగతి ముస్లీం మతంలో పుట్టి ఒక పేపర్ బాయ్ నుండి విస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మరియు భారత అత్యున్నత పదవి రాష్ట్ర పతి ఎలా అయ్యోరో ఉంటుంది అని ప్రతి ఒక్కరూ ఏపిజే అబ్దుల్ కలాం అత్మ కథ ను చదివి ఆదర్శంగా తీసుకోవాలని సీతక్కతో అన్నారు. డాక్టర్ పులుసం సాంబయ్య ను మంత్రి సీతక్క అభినందించారు.



## గూడూరులో అయోధ్యరాముడి అక్షితల పంపిణి



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**
అయోధ్యలోని రామాలయంలో ఈనెల 22న రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట నేపథ్యంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరుకు చేరుకున్న శ్రీరాముడి పూజిత అక్షితలను ఇంటింటికి పంపిణి చేసే కార్యక్రమాన్ని శనివారం గూడూరు పట్టణంలో ప్రారంభించారు. ఈమేరకు పట్టణంలోని నలు మూలల నుండి స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయానికి చేరుకున్న రామభక్తులకు ఆలయంలో భద్రపరచి ఉంచిన అక్షితలను కమిటీ సభ్యులు అందజేసారు. ఆలయంలో మరికొన్ని అక్షితలను తయారు చేసి వాటిలో అయోధ్య నుండి చేరుకున్న అక్షితలు కలిపి భక్తులు వాటిని పట్టణంలోని ఇంటింటికి తిరిగి పంపిణి చేసారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా అక్షితల పంపిణి కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.

## ఆదివాసీల సమస్యలపై మంత్రికి మెమోరాండం

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**



ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం ద్వారా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయత్ రాజ్‌శాఖ మంత్రి ధనసరి అనుసూయకు ఆదివాసీ సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం మలుగులోని మంత్రి క్యాంపు కార్యాల యంలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు. మానుకోట, ఆదిలాబాద్ ఎంపి స్థానాలను ఆదివాసీలకే కేటాయించాలని, జిఓ నం.3తో పాటు 29 శాఖలకు చెందిన జిఓలను చట్టం చట్టం చేసే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పాల్గొనే విధంగా సహకరించాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జెఎసి రాష్ట్ర చైర్మన్ నాగేశ్వర్‌రావు, కన్వీనర్ ఈసం సుధాకర్, తుడుందెబ్బ మానుకోట జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య ఉన్నట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు.

## మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం

### మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

**మంగపేట జనవరి6, ప్రభాతవార్త**



మంగపేట మండలంలోని నర్సాయిగూడెంకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. శనివారం నర్సాయిగూడెంకు బస్సు రావడంతో దానికి పూజలు చేసి కోబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఆగ్రామస్తులు. అనేక సంవత్సరాలుగా గ్రామస్థుల కళ ఎట్టకేలకు శనివారం నెరవేరింది. గతంలో అనేక సార్లు మాగ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సార్లు అధికారులకు, నాయకులకు తెలిపినా పట్టించు కోలేదని గ్రామస్తుఉల తెలిపారు. ఇటీవలె గ్రామీణాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖామంత్రి సీతక్కను కలిసి గ్రామానికి బస్సు కావాలని గ్రామ సమస్యను చెప్పడంతో వెంటనే స్పందించిన సీతక్క ఆర్‌టీసీ డిపో మేనేజర్‌ను మారుమూల నర్సాయిగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించడంతో సానుకూలంగా స్పందించిన అధికారులు శనివారం గ్రామానికి బస్సును కెటాయించారు. గ్రామానికి బస్సు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బస్సుకు పూజలు చేసి బస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తగూడకు రాములోరి అక్షితలు

**కొత్తగూడ జనవరి 6 ప్రభాతవార్త**



శ్రీరామ మందిరం అక్షంతల ను పోగుళ్ళ పల్లి గ్రామంలో రామాలయం దేవాల యం నుండి కొత్తగూడ శ్రీరామ భక్తులు అక్షంతలను వాయిద్యాలతో తీసుకొచ్చి ఆంజనేయ గుడి వద్ద పూజలు చేసి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు.అనంతరం మండల కేంద్రంలో ఇంటింటికి,గడపగడప కు తీరుగుతూ శ్రీరామ మందిరం నుండి వచ్చిన అక్షంతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి మధు,వజ్జ రవి,బిక్షపతి,గోవర్ధన్,కుసుమ రాజన్‌బాబు,రాజేశ్వరి,నాగబెల్లి శోభన్,సామల రమేష్, మహేంద్ర, చందు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**కేసముద్రంరూరల్,జనవరి6,ప్రభాతవార్త**
మండలంలోని కాట్రపల్లి గ్రామంలో విఎస్ఎస్ చైర్మన్ దెబ్బేట సూరయ్య అమ్మమ్మ ఎదురబోయిన లచ్చుమ్మ ఇటీవల మరణించగా శనివారం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సహాయంతో 1క్వింటా బియ్యాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యుడు గుగులోతు దస్రునాయక్, సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, చాగంటి యాదగిరి, లక్ష్మణ్, జల్లే యాకాంబ్రం, పుట్ట ప్రభాకర్, చంద్రయ్య, సంజీవరెడ్డి, సత్యం, మల్లేష్, సునిల్, గోవర్ధన్, ఈరునాయక్, రాజేష్, సంపత్, సురేష్, శ్రీనివాస్, రవీందర్, సామి, ప్రభాకర్, సతీష్, వెంకటేశ్వర్లు, వంశీ, రమేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయలకు పూర్వ వైభవం తీసుకువస్తాం: భట్టి



మునగాల, జనవరి 6 ప్రభాతవార్త


పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఖ మ్మం జిల్లా ఎర్రుపాలెం వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలోని ఉత్తర ముఖంగా వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాలను గుర్తించి వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. సుపరిపాలన అందించడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, సామినేని ప్రమీల, ఒరుగంటి రవి, ప్రతాపని సతీష్, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాసాచార్యులు, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలి

-జిల్లా కలెక్టర్ కే.జెండగే



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్ధికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శనివారం ఆయన ఆత్మకూర్(ఎం) మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తులో పేర్కొన్న వివరాలను మాత్రమే ఆన్లైన్ నమోదు చేయాలని, నమోదు అనంతరం ప్రివ్యూ చూసి సబ్మిట్ చేయాలని, సబ్మిట్ చేసిన తరువాత వచ్చే నెంబర్‌ను దరఖాస్తు మీద తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదును తరచూ పరిశీలిస్తుండాలని, ఆన్లైన్ పూర్తి అయిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు వెంకటేశ్వరరావు, యాదయ్య, రాజారాం, తహసిల్దార్‌లు జలకుమారి, రాంప్రసాద్, పార్థసింహారెడ్డి, ఎంపీడీఓలు శ్రీనివాస్, మనోహరరెడ్డి, నిరంజన్, అధికారులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా వివరాలు ఆన్‌లైన్లఓ నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**గుండాల ప్రభాతవార్త:** అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్ధికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శనివారం ఆయన గుండాల మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తులో పేర్కొన్న వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, నమోదు అనంతరం ప్రివ్యూ చూసి సబ్మిట్ చేయాలని, సబ్మిట్ చేసిన తరువాత వచ్చే నెంబర్‌ను దరఖాస్తు మీద తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదును తరచూ పరిశీలిస్తుండాలని, ఆన్‌లైన్ పూర్తి అయిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ జలకుమారి, ఎంపీడీఓ



శ్రీనివాస్, ఎంపీఓ పైళ్ల జనార్ధన్ రెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వవా నల్గొండకు రాక

### ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ హేమంతకేశవ్‌పాటిల్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** కేంద్ర సామాజిక న్యాయం, సాధికారికత మంత్రిత్వ శాఖ సంబంధించిన జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు పి.పి.వవా నిర్వహించే సమావేశాలకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. శనివారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వశాఖకు సంబంధించి సఫాయి కర్మచారిలజాతీయ కమిషన్, సభ్యులు డాక్టర్ పి.పి.వవా నేడు జిల్లాకు రానున్నారని,ఆయన పర్యటనకు ప్రోటోకాల్ ప్రాకారం ఏర్పాట్లు చేయాలని నల్లగొండ ఆర్డిఓను ఆదేశించారు.కమిషన్‌సభ్యులు 8వతేదీన మొదటగా అన్ని మున్సిపాలిటీల సమావేశం నిర్వహిస్తున్న అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కమిషన్ సభ్యుల పర్యటన దృష్ట్య సమావేశానికి పూర్తినివేదికలతో మున్సిపల్ కమిషనర్లు హాజరుకావాలని కోరారు.అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్లో నిర్వహించే సమావేశంలో జిల్లా అధికారులు అంతా పూర్తిస్థాయి నివేదికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కమిషన్ సభ్యుల పర్యటనలో భాగంగా ఏర్పాటుచేసే సమావేశాలకు విధిగా ఎవరెవరు హాజరుకావాల్లో వారికి తగు సమాచారం అందించాలని ఆయన అధికారులను కోరారు. కమిషన్ సభ్యుల పర్యటన విధుల పట్ల ఎవరైనా అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,ఆర్డీవోలు రవి, చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నెల్లికల్ లిఫ్ట్‌పై సమీక్ష సమావేశం



**నాగార్జునసాగర్, జనవరి 06, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ జానారెడ్డి నివాసంలో స్థానిక ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి,జానారెడ్డి సమక్షంలో సాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులతో నెల్లికల్ లిఫ్ట్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గతంలో మొదలు పెట్టినప్పుడు జరిగిన పనులు జరగాల్సిన పనులు గురించి అన్ని విషయాల పై సమీక్ష నిర్వహించినట్లు సమాచారం.తదుపరి ఆ లిఫ్ట్‌పై ముందుకు తీసుకెళ్ళాల్సిన పరిస్థితిని గురించి చర్చ జరిగినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీఈ అజయ్ కుమార్ ఎస్ఈ నాగేశ్వర్‌రావు, ఈఈ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు వ్యక్తులు రిమాండ్

కొండమల్లేపల్లి 06 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బోడ యాదయ్యకు చెందిన బులెట్ ద్విచక్ర వాహనాన్ని నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో పల్సర్ ద్విచక్ర వాహనంను అపహరించిన గంటెకంపు మధుకర్, కారం శ్రీకాంత్‌లను, జెబి కాలనీలో రమావత్ పూలోసింగ్ ఇంట్లో దొంగతనం చేసి రూ.90 వేల నగదును అపహరించిన దేవరాయ సత్యనారాయణ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది హేమానాయక్, గురువారెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్లు, శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.